AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

epaper.aakshitha.com




akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 12 | గురువారం 10, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

# కొలువు దయ్యం కొలువులివ్వలే

- సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి
- వారిని తీర్చిదిద్దే బాధ్యత టీచర్లుగా మీపైనే ఉంది
- సమాజంలో బడులే కీలక భూమిక పోషించాలి
- ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పర్చేలా చర్యలు
- డీఎస్సీ నియామక పత్రాలు అందించిన రేవంత్

సమర్థులైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.





4



## మా తొలి ప్రాధాన్యం కాశ్మీర్‌కు రాష్ట్ర హోదానే

- అధికారం చేపట్టగానే దీనిపైనే తీర్మానిస్తాం
- కాబోయే సిఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటన

2

## సిఎం రేవంత్ రెడ్డి ఇంటికి మల్లారెడ్డి

మనవరాలి పెళ్లి పత్రిక ఇచ్చి ఆహ్వానం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డితో మాజీమంత్రి మల్లారెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి మల్లారెడ్డి వచ్చి. తన మనమరాలి పెళ్లి పత్రిక ఇచ్చి ఆహ్వానించారు. పెళ్లి పత్రిక ఇచ్చేందుకు రేవంత్ ఇంటికి వచ్చానని స్పష్టం చేశారు. అంతే తప్ప ఇతర కారణం ఏదీ లేదని తేల్చి చెప్పారు. గతంలో వీరిద్దరూ తెలుగుదేశం పార్టీలో కలిసి పని చేశారు. ముందుగా మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరగా తర్వాత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. ఆ సమయంలో భూ ఆక్రమణల గురించి ఇద్దరి మధ్య మాటల యు ద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఆ తర్వాత పరిస్థితులు మారాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. రేవంత్‌రెడ్డి సీఎం పదవి చేపట్టారు. దాంతో మల్లారెడ్డి వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఒకానొక సమయంలో మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నించారని వార్తలు గుప్పుమన్నాయి. కాంగ్రెస్ పార్టీలో మల్లారెడ్డి చేరికను రేవంత్ రెడ్డి అడ్డుకున్నారని మల్లారెడ్డి అనుచరులు ఆరోపించారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి మల్లారెడ్డి రావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

- 21 నుంచి 27 వరకు మెయిన్ పరీక్షలు
- మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు నిర్వహణ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో 'గ్రూప్-1' మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. అక్టోబరు 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించ నున్నారు. ఆయాతేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగ నున్నాయి. అయితే మధ్యాహ్నం 12:30 నుంచే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం1.30 తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను అక్టోబరు 14 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌లో పొందుపరిచిన అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఎగ్జామ్ కు మొత్తం 3.02 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు.



## ఆర్థిక వనరులు లేకున్నా రుణమాఫీ

- రాజకీయాల్లో భాష సక్రమంగా ఉండాలి
- మూసీ మురికి నుంచి ప్రజలను కాపాడాల్సిందే
- మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ ఆసక్తిక వ్యాఖ్యలు

2



2

## ఎస్సీ వర్గీకరణ చేయకుండా డిఎస్సీ నియామకాలు

ఇందిరాపార్క్ వద్ద మందకృష్ణను అడ్డుకున్న పోలీసులు



## ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యధాతథం

- రెపోరేటు తగ్గింపునకు ఆర్‌బిఐ విముఖం
- విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే నిర్ణయాలు
- గవర్నర్ శక్తికాంత్ దాస్

2

## ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్

- హామీలకు పైసలు లేకున్నా మూసీ ముచ్చటేందో
- రేవంత్ సర్కార్‌పై కెటిఆర్ విమర్శలు

వార్త 2లో



# మా తొలి ప్రాధాన్యం కాశ్మీర్‌కు రాష్ట్ర హోదానే

## అధికారం చేపట్టగానే దీనిపైనే తీర్మానిస్తాం

## కాబోయే సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటన

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ గెలుపు అనంతరం సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపడతారని నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే జమ్మూ-కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలనే తీర్మానాన్ని ప్రధానికి సమర్పిస్తామన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, ఎన్నికలు, రాష్ట్ర హోదా వరుసగా ఉంటాయన్నారు. కొందరు నేతలు జమ్మూకశ్మీర్‌ను దిల్లీతో పోల్చడంపై ఆయన మండిపడ్డారు. కశ్మీర్‌ను దిల్లీతో పోల్చవద్దని..ఎందుకంటే దేశ రాజధానికి రాష్ట్ర హోదా ఇస్తామని ఎవరూ చెప్పలేదన్నారు. కానీ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని, హోంమంత్రి, భాజపా సీనియర్ మంత్రులు చెప్పారని పేర్కొన్నారు. 2019 వరకు జమ్మూకశ్మీర్ రాష్ట్రంగానే ఉందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కశ్మీర్‌లో శాంతిని నెలకొల్పడం, అభివృద్ధికి బాటలు వేయడం కోసం రాష్ట్ర హోదా తప్పనిసరి అని పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఉన్న రాజకీయ పార్టీలను భాజపా లక్ష్యంగా చేసుకొని.. బలహీనపరచడానికి ప్రయత్నించిందని దుయ్యబట్టారు. కానీ ఆ పార్టీ ఎత్తులు ఫలించలేదన్నారు. ముఖ్యమంత్రిగా తన పేరును తన తండ్రి ప్రకటించడంపై ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ.. నేషనల్ కాన్ఫరెన్స్ శాసనసభా పక్ష సమావేశం అనంతరం మిత్రపక్షాలతో చర్చలు జరిపి ఈవిషయంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో 2019లో ప్రత్యేక ప్రతిపత్తి హోదాను కోల్పోయింది. దీంతోపాటు ఆ రాష్ట్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మారిపోయింది. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించాలన్నది ఫరూక్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ డిమాండ్ చేస్తోంది. ఒమర్ అబ్దుల్లా కూడా గత అయిదేళ్లుగా అందుకోసమే తీవ్రంగా శ్రమిస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్నంతవరకూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో అడుగుపెట్టబోనని అన్న ఒమర్.. యూటర్న్ తీసుకొని, అసెంబ్లీ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించే వరకు తన ప్రయత్నాన్ని విరమించుకోనని పట్టుదలతో ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేయకుండా డిఎస్సీ నియామకాలు

## ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆందోళన

## ఇందిరాపార్క్ వద్ద మందకృష్ణను అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

డిఎస్సీలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఆందోళన చేపట్టింది. ఈ క్రమంలో నగరంలో ఆందోళనకు దిగిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల పోస్టులను భర్తీ చేయడాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ నుంచి మాదిగల నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ఈ నిరసనను పోలీసుల అడ్డుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో పాటు, పలువురు ఎమ్మార్పీఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇందిరాపార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు, పోలీసులకు మధ్య వాగ్వివాదం తోపులాట ఉద్రిక్తతకు దారి తీసింది. ఇందిరాపార్క్ ధర్నాచౌక్ నుంచి లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించ తలపెట్టిన మాదిగల నిరసన ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. అరెస్ట్ చేసిన ఆందోళనకారులను నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ.. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి మాదిగలకు డీఎస్సీ ద్వారా వచ్చే ఉద్యోగాలను కల్పించిన తర్వాతే నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ముందుగానే నియామక పత్రాలు అందజేయడం వల్ల మాదిగలు అన్యాయానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా చేపట్టే ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు పాటించాలంటూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలను, కార్యకర్తలు ఉద్యమ కారులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయలేదా అని ప్రశ్నించారు. అలాగే ర్యాలీలు నిర్వహిస్తున్న వారిని అడ్డుకొని అరెస్ట్ చేయడం దారుణమంటూ మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని.. మాదిగలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆచరించడం లేదని.. మాలల పక్షాన నిలుస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్‌గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి.. మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను తొలుత దేశంలో అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పారని గుర్తుచేశారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన అర్ధ గంటకే రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగాలకు కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని తెలిపారు. అయితే రెండు నెలలు కాకముందే రేవంత్ రెడ్డి మాదిగలకు వెన్నుపోటు పొడిచారని మందకృష్ణ విరుచుకుపడ్డారు.

# ఆర్థిక వనరులు లేకున్నా రుణమాఫీ

## రాజకీయాల్లో భాష సక్రమంగా ఉండాలి

## మూసీ మురికి నుంచి ప్రజలను కాపాడాల్సిందే

## మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ ఆసక్తిక వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆర్థిక వనరులు ఉన్నా లేకపోయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాగా పని చేస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రుణమాఫీ చేశారని.. రైతు భరోసా కూడా ఇస్తామని ప్రభుత్వం చెప్తోందని.. తొందరగా ఇస్తే మంచిదని అభిప్రాయపడ్డారు. రాజకీయ నాయకులు పరుష పదజాలం వాడడం బాధాకరమన్నారు. కొందరు ఇష్టమున్నట్టు మాట్లాడితే తనలాంటి వాడికి ఇబ్బందిగా ఉందన్నారు. సోషల్ మీడియాలో వాడే పదజాలం పద్ధతిగా ఉండాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాట్లాడకపోవడం ఆయన ఆటిట్యూడ్ అని.. మాట్లాడడం మాట్లాడకపోవడం కేసీఆర్ ఇష్టమని చెప్పుకొచ్చారు. హైడ్రా విషయంలో ప్లస్సా , మైనస్సా అని లెక్కలు వేయొద్దన్నారు. చంద్రబాబు రోడ్ల విస్తరణ వేసేప్పుడు తిట్టారని... రోడ్డు అయ్యాక మెచ్చుకున్నారని గుర్తుచేశారు. మురికిలో బతుకుతున్న వాళ్ళకి మంచి నివాసాలు ఇవ్వడం మంచిదే కదా అని అన్నారు. చెరువుల దగ్గరికి వెళ్లి ఎన్ని ఇండ్లు అక్రమంగా కట్టారో చూడాలన్నారు. హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ పడిపోయిందనడం సరైంది కాదని.. పది నెలల నుంచే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి ప్రతిపక్షం బాధ్యతగా సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. కొన్ని విమర్శలు చూస్తే వ్యక్తిగత కక్షతో చేసినట్టు కనిపిస్తోందన్నారు. 88 మంది వచ్చిన వాళ్ళు కూడా పూర్తి కేబినెట్ ఎందుకు వేయలేదని కేసీఆర్‌ను అడగాలన్నారు. సంవత్సరాలు నడిచిన కమిషన్లు, ఎంక్వయిరీ కమిటీలు ఉన్నాయని... మూడు నెలలకే కమిటీ ఏమైంది అనడం హాస్యాస్పదమంటూ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు ఇంత కాస్ట్లీ కావడానికి అన్ని పార్టీలు కారణమన్నారు. 'నువ్వు సుద్ద పూసవైతే ఎదుటివాడ్ని విమర్శించు. టీఆర్ఎస్ పార్టీకి ఖాతా తెరవడానికి డబ్బులు లేకుండే. ఇప్పుడు 1500 కోట్లు ఉన్నాయని వారే ప్రకటించారు. రాజకీయ నాయకుల లూప్ హోల్స్ అధికారులకు తెలుసు. అధికారులు పర్మినెంట్, నేతలు టెంపరరీ' అంటూ మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ కామెంట్స్ చేశారు. మరోవైపు శాసనమండలి చీఫ్ విప్‌గా పట్నం మహేందర్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు.

# ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యదాతథం

## రెపోరేటు తగ్గింపునకు ఆర్‌బిఐ విముఖం

## విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే నిర్ణయాలు

## వివరాలు వెల్లడించిన గవర్నర్ శక్తికాంత్ దాస్

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ బుధవారం ప్రకటించారు. రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది పదోసారి. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధిరేటు అంచనా 7.2 శాతం. రెండో త్రైమాసికంలో 7 శాతం, మూడు, నాలుగో త్రైమాసికంలో 7.4శాతంగా ఉండే అవకాశం. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి క్వార్టర్‌లో 7.3శాతంగా వృద్ధి రేటు అంచనా వేసింది. మెరుగైన వర్షపాతం నమోదు, సరిపడా నిల్వలతో ఈ ఏడాది చివరికి ఆహార ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉంది. సెప్టెంబరులో రిటైల్ ద్రవ్యోల్బణం భారీగా పెరగొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.5శాతంగా ఉండే అవకాశం ఉంది. తయారీ ఖర్చులు తగ్గడం, ప్రభుత్వ విధానాలు, దేశీయంగా పెరుగుతున్న డిమాండ్ తదితర కారణాలతో తయారీ రంగం వృద్ధి చెందుతోంది. ఆర్థిక రంగం స్థిరంగా ఉంది. బ్యాంకుల కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. యూపీఐ లైట్ వాలెట్ పరిమితి రూ.2000 నుంచి రూ.5వేలకు పెంపు దేశంలోని సామాన్య ప్రజలకు ఈసారి కూడా ఉపశమనం లేదు. ఇఎంఐల పెనుభారం తగ్గలేదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , తన పాలసీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. యథాతథంగా, 6.50 శాతం వద్ద కొనసాగించింది. గత ఏడాది ఫిబ్రవరి నుంచి రిజర్వ్ బ్యాంక్ తన రెపో రేటును అలాగే కొనసాగిస్తూ వస్తోంది. రెపో రేట్‌లో ఎలాంటి మార్పు చేయకుండా, యథతథంగా కొనసాగించడం వరుసగా ఇది పదో సారి. 2024లో ఇది వరుసగా ఐదోసారి. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. మానిటరీ పాలసీ కమిటీలోని ఆరుగురు సభ్యుల్లో ఐదుగురు రెపో రేటు తగ్గింపును వ్యతిరేకించారు. దేశంలో రెపో రేటును తగ్గించకూడదంటూ ఐదుగురు సభ్యులు ఓటు వేసినట్లు ఆర్బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ ఏడాది జులై, ఆగస్టు నెలల్లో రిటైల్ ద్రవ్యోల్బణం, 4 శాతం కంటే తక్కువగానే ఉన్నప్పటికీ, రెపో రేటులో కేంద్ర బ్యాంక్ ఎటువంటి మార్పు చేయలేదు. రెపో రేట్‌లో మార్పు ఉండదని మార్కెట్ ముందు నుంచీ ఊహిస్తోంది కాబట్టి, ఇదేమీ ఆశ్చర్యకరమైన నిర్ణయం కాదు. ÷పో రేట్ మారదని ముందు నుంచి సిద్ధమైన మార్కెట్, ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంపై మాత్రం నిశితంగా దృష్టి పెట్టింది. భవిష్యత్ కార్యాచరణ గురించి ఆయన ఏం చెబుతారన్నది ఇటు సామాన్య ప్రజలకు, అటు కార్పొరేట్లకు చాలా కీలకం. దేశ ఆర్థిక వ్యవస్థకు మార్గనిర్దేశర చేసే వ్యాఖ్యలు గవర్నర్ ప్రసంగంలో ఉంటాయి కాబట్టి, ఆయన మాటలను అర్థం చేసుకోవడం ముఖ్యం. ద్రవ్యోల్బణానికి ప్రపంచ ఉద్రిక్తతలు అతి పెద్ద ముప్పుగా పరిణమించాయని అన్నారు. లోహాలు, ఆహార పదార్థాల ధరల్లో ఇటీవలి పెరుగుదల కారణంగా రిటైల్ ద్రవ్యోల్బణం ప్రమాదంలో ఉంది. 2024 జులై, ఆగస్టు నెలల్లో ప్రధాన ద్రవ్యోల్బణం పెరిగిందని, బేస్ ఎఫెక్ట్ కారణంగా చిల్లర ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశంలో చిల్లర ద్రవ్యోల్బణం సగటున 4.5 శాతంగా ఉంటుందని ఆర్‌బీఐ గవర్నర్ అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్) ద్రవ్యోల్బణం 4.1 శాతంగా, మూడో త్రైమాసికంలో (అక్టోబర్-డిసెంబర్) 4.8 శాతం, నాలుగో త్రైమాసికంలో (జనవరి-మార్చి) 4.2 శాతం ఉండొచ్చని చెప్పారు. దేశంలో ద్రవ్యోల్బణం రేటును అదుపులో ఉంచేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇన్‌ఫ్లేషన్ అదుపులో ఉన్నట్లు కనిపించినప్పటికీ, ఆహార ద్రవ్యోల్బణం మాత్రం ఇప్పటికీ లక్ష్యానికి మించి ఉంది. అంటే, దేశంలో ఆహార పదార్థాల ధరలు అదుపులో లేవు. అందుకే, రెపో రేటును 6.50 శాతంగా కొనసాగించాలని కేంద్ర బ్యాంక్ నిర్ణయించింది. రెపో రేట్ తగ్గితే, బ్యాంక్ రుణాలపై వడ్డీ రేట్లు కూడా తగ్గుతాయి. రెపో రేట్ తగ్గించక పోవడంతో, కోట్లాది మంది రుణగ్రహీతలు, బ్యాంకు ఖాతాదార్లు నిరాశకు గురయ్యారు. వడ్డీ రేట్లు తగ్గితే లోన్ తీసుకుందామని ఎదురు చూస్తున్నవారికి కూడా ఇది నిరాశ కలిగించేదిగా ఉంది. పండుగ సందర్భంగా ఆర్‌బీఐ నుంచి మంచి నిర్ణయం వినొచ్చని ఎదురు చూస్తున్న ప్రజలంతా నిరుత్సాహపడ్డారు.

# ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్

## హామీలకు పైసలు లేకున్నా మూసీ ముచ్చటేందో

## రేవంత్ సర్కార్‌పై కెటిఆర్ విమర్శలు





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట.. అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ జాబ్ పోగొట్టండి. మీకు ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలంటూ రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఇది నా గ్యారంటీ అని హామీ ఇచ్చాడు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని కేటీఆర్ తెలిపారు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కోటి 60 లక్షల మంది మహిళలు రూ. 2500ల కోసం వేచి చూస్తున్నారు. వృద్ధులకు రూ. 4 వేలు అన్నాడు. ఇంట్లో ఇద్దరికీ పింఛన్ అన్నాడు. ఒక్కరికన్నా వచ్చిందా? అంటే లేనే లేదు. ఉన్న రైతు బంధు, ఉన్న పింఛన్ కూడా వస్తలేదు. వాళ్లు 420 హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఏమైనయ్ అంటే సమాధానం చెబుతలేడు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తా అన్నాడు. తులం ఇనుము కూడా ఇవ్వడని కేటీఆర్ విమర్శించారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమిషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు. మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట. ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలే. కాంగ్రెస్ ఎంపీలుఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు.------

# ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమీషన్

## నివేదిక వచ్చాకే నూతన నోటిఫికేషన్లు

## కమీషన్ రిపోర్ట్ సమర్పణకు గడువు 60 రోజులు

## 60 రోజుల్లో బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వే పూర్తి చేయాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ కులాల వర్గీకరణ అమలుకు ఏక సభ్య కమీషన్ నియామకం వెంటనే చేపట్టడంతో పాటు 60 రోజుల్లోనే కమీషన్ నివేదిక సమర్పించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏకసభ్య కమీషన్ నివేదిక సమర్పించిన అనంతరం దానికి అనుగుణంగా రాష్ట్రంలో నూతన నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు, బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వేపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణపై తమకు అందిన వినతులు, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో వర్గీకరణ అమలవుతున్న తీరు, హర్యానాలో తీసుకుంటున్న చర్యలను ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన మంత్రివర్గ ఉప సంఘంలోని సభ్యులైన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ సమావేశంలో వివరించారు. ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవకుండా హైకోర్టు మాజీ న్యాయమూర్తితో కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ కమిషన్ 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని గడువు నిర్దేశించారు. ఎస్సీ జనాభా లెక్కలకు సంబంధించి 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఏక సభ్య కమిషన్‌కు అవసరమైన సమాచారాన్ని అన్ని విభాగాల నుంచి అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎస్‌ను అందజేశారు. రాష్ట్రంలో వర్గీకరణ అమలు, కులాల రీగ్రూపింగ్‌కు సంబంధించి ఇప్పటికే మంత్రివర్గ ఉప సంఘానికి అందిన వినతులపైనా సమావేశంలో విశ్లేషించారు. వాటన్నింటిని ఏక సభ్య కమిషన్‌కు అందజేయాలని నిర్ణయించారు. ఏక సభ్య కమిషన్ క్షేత్ర స్థాయి నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఉమ్మడి పది జిల్లాల్లో ఒక్కో రోజు పర్యటించేందుకు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

తక్షణమే రంగంలోకి దిగండి....

తెలంగాణలో బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వేపై బిహార్, కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాలు అనుసరించిన విధానాలను అధికారులు వివరించారు. బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వే చేపట్టేందుకు అవసరమైన యంత్రాంగం తమ వద్ద లేనందున, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఓ నిర్ణయం తీసుకోవాలని బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బీసీ కమిషన్ ఛైర్మన్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రణాళిక విభాగాన్ని అందుకు కేటాయిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బీసీ కమిషన్‌కు.. రాష్ట్ర ప్రణాళిక విభాగానికి సమన్వయకర్తగా ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని సీఎం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. 60 రోజుల్లోనే సామాజిక, ఆర్థిక సర్వే పూర్తి చేయాలని డిసెంబరు 9లోపే నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సర్వే పూర్తయితే వెంటనే స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళ్లొచ్చని సీఎం అన్నారు...సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి, ముఖ్యమంత్రి కార్యదర్శులు మాణిక్ రాజ్, షానవాజ్ ఖాసీం, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు దళారుల పాలు కనిపించని యూనిట్ల జాడ !






- ఒక యూనిట్‌కు 10 లక్షల రూపాయలు..
- పేద దళితులను మరిచి పెద్దలకె యూనిట్!
- నియోజకవర్గానికి ఎమ్మెల్యేనే బాస్...
- జాడ లేని యూనిట్లు.. పర్యవేక్షణ చేయని పనిమంతులు !
- ఎస్సీ కార్పొరేషన్ అధికారుల అలసత్వం
-, నిజమైన పేద దళితులకు అన్యాయం,,

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్,అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం దళితులు అణగారిన వారు. బాగుపడాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో దళితులపై ప్రేమ చూపి" దళిత బంధు" అనే కొత్త పథకం ప్రతిష్టాత్మకంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు, అధికారికంగా ప్రారంభించారు. ఆలోచన విధానంలోఎంతో గొప్పది గా దళిత బందు పథకం కనబడింది. దళితులపై ప్రేమతో రాష్ట్రంలోని ప్రతి ఒక ఎమ్మెల్యే నియోజకవర్గానికి 100 నుండి 200 వరకు యూనిట్లను ఇచ్చారు. నిరుపేద దళితులను ఎంపిక చేయకుండా ఎమ్మెల్యేలకు కార్యకర్తలుగా పనిచేసిన వారిని ఎంపిక చేసుకుని వారికె దళిత బంధు యూనిట్ మంజూరు. చేశారు. ఆ నియోజకవర్గానికి ఆ ఎమ్మెల్యేనే బాస్. ఎస్సీ కార్పొరేషన్ అధికారులు చేసిన గ్రౌండ్ రిపోర్ట్ సర్వే పక్కన పెట్టి ఎమ్మెల్యే చెప్పిన వారికె దళిత బంధు యూనిట్ మంజూరు చేసి ఎంపికైన వారికి వారు ఏదైతే కోరుకున్నారో అదే యూనిట్ ఇచ్చి కుటుంబాన్ని పోషించుకోవాలి ఇది దళిత బంధు యొక్క నియమ నిబంధన కానీ యూనిట్ పొందిన లబ్ధిదారులు ఆ యూనిట్ ను దళారుల చేతికి కమిషన్ తీసుకుని అప్పగించేశారు అనే వాదనలైతే అక్కడక్కడ వినిపిస్తున్నాయి మరి వారిపై ఎలాంటి చర్యలు ఉంటాయో ఎస్సీ కార్పొరేషన్ అధికారులే తేల్చాలి...




**దరిద్రం నుండి ధనవంతులుగా దళితులు**

దళిత బంధు పథకం ఉద్దేశం ఏమంటే దరిద్రంలో ఉన్న దళిత కుటుంబాలను ధనవంతులుగా చేయడమే దళిత బంధు పథకం యొక్క ఉద్దేశం కానీ అది ఆశించినంత ఫలితాలను ఇవ్వలేకపోయిందనే విమర్శలు అయితే వస్తున్నాయి గత టిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన ఈ పథకం దళితులకు లబ్ధి జరిగిందో లేదో దేవుడెరుగు కానీ దళారులు మాత్రం ఆరు కాయలు మూడు పూవులుగా సంపాదించుకుంటున్నారు. దళిత బందు పథకంలో యూనిట్స్, ప్రధానమైనవిగా ప్రభుత్వం నిర్ణయించింది ఒక కుటుంబం జీవనం సాగించాలనే ఉద్దేశంతో యూనిట్స్, ట్రాక్టర్ ట్రాలీ, ఎలక్ట్రికల్ షాప్, హెూల్ సేల్ జనరల్ షాప్, ఆన్లైన్ ట్రావెల్స్ ఏజెన్సీస్, ఫోర్ వీలర్స్, కార్లు, ఫుట్ వేర్స్, రెడీమేడ్ బట్టల షాప్, ఇలాంటి వి కుటుంబ పోషణ చేసుకొని బ్రతకడానికి ప్రభుత్వం ఇస్తే వాటిని కాస్త కమిషన్లు తీసుకుని దళారులకు ఇవ్వడంతో నిజమైన పేద దళితులు ఎంతో మనోవేదనకు గురవుతున్నారని స్థానికులు వారి సందేహాలను వ్యక్తం చేస్తున్నారు.

**యూనిట్లను పరిశీలించడంలో అధికారుల నిర్లక్ష్యం**

ఎస్సీ కార్పొరేషన్ అధికారులు దళిత బంధు పథకంలో పొందిన యూనిట్ లబ్ధిదారులు ఆ యూనిట్ ను సక్రమంగా నడిపిస్తున్నారా లేదా అని పర్యవేక్షణ చేసే బాధ్యత గల అధికారులు లబ్ధిదారుల వైపు కన్నెత్తి చూడకపోవడం వెనక పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇచ్చిన యూనిట్ ఎవరి చేతిలో ఉందో విచారణ చేయాల్సిన బాధ్యత ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు ఉంది ఒకవేళ యూనిట్ దళారులకు అమ్మి కమిషన్ తీసుకున్న అది నేరం గనుక అలాంటి వారిని గుర్తించి దళిత బంధు గైడ్లైన్స్ ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది కాబట్టి ఇలా దళారుల చేతికి దళిత బంధు యూనిట్ లు వెళ్లడంతో నిజమైన పేద దళితులకు అన్యాయం జరిగిందనే విమర్శలు అయితే వినిపిస్తున్నాయి.

## సామ్రాజ్య వాదుల గుండెల్లో వణుకు పుట్టించిన విప్లవ శిఖరం చేగువేరా



**వరంగల్, అక్షిత బ్యూరో:**

సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్పూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు వరంగల్ శివనగర్ లోని తమ్మెర భవన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో చేగువేరా 57వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చేగువేరా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ ఎ స్టాలిన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్సాంపెల్లి సాగర్, నాయకులు మేకల అభిరామ్, రాకేష్, శివ, యాకూబ్, ఆఫీస్ ఇంచార్జీ వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నన్నపునేని నరేందర్‌ను కలిసిన ఖిలా వరంగల్ దసరా ఉత్సవ కమిటీ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

సద్దుల బతుకమ్మ, దసరా సందర్భంగా ఖిలా వరంగల్ దసరా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ తూర్పు కోటాలో నిర్వహించే బతుకమ్మ, దసరా వేడుకలకు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నివాసం కు వచ్చి శాలువా తో సత్కారించి నరేందర్ కి మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ కి ఆహ్వానం అందచేసిన ఉత్సవ కమిటీ సభ్యులు..

## డాక్టర్ సీటు సాధించిన హెూం గార్డ్ కుమార్తె

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ యం.టి విభాగంలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న గుంటికంటి కుమారస్వామి కుమార్తె వర్షిత కన్వీనర్ కోటాలో స్థానిక హంటర్ రోడ్ లోని కొలంబో వైద్య కళాశాల లో యం.బి.బి.ఎస్ లో సీటు సాధించింది. ఈ సందర్భంగా యం.బి.బి.ఎస్ సీటు సాధించిన హెూంగార్డ్ కుమార్తె వరంగల్ పోలీస్ కమిషనర్ పుష్పాగుచ్చులు అందజేసి అభినందించారు.. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న పిల్లలు చదువుల పట్ల అశ్రద్ధ వహించవద్దని.. వారిని ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సాహించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం

**కోదాడ అక్షిత ప్రతినిధి**



ది కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ గుమస్తాల సంఘం కోదాడ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని అధ్యక్షులు విశ్వనాధులపాండురంగారావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు అన్నారు అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బొడ్ల సాయి శ్రీనివాస్ ఎర్ర వెంకట సాయి ఈగ నాగార్జున దర్శి రవి తాటిపల్లి భాస్కరరావు పి వెంకటేశ్వర్లు దొంగల సతీష్ యామల గోపి భూమా సాయి రాజశేఖర్ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి సహకరించిన యాజమాన్యానికి గుమస్తాలకు కమిటీ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కోదాడ సబ్ కోర్ట్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సిలివేరు వెంకటేశ్వర్లు

కోదాడ అక్షిత ప్రతినిధి



కోదాడ సబ్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సీనియర్ న్యాయవాది శిలివేరు వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కోదాడ బార్ అసోసియేషన్ లో గత మూడు దశాబ్దాలుగా సిలివేరు వెంకటేశ్వర్లు న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నారు. ఆయన గతంలో కోదాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా, ఎస్బిఐ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు. వెంకటేశ్వర్లు విద్యాభ్యాసం 10వ తరగతి వరకు చిట్యాల ప్రభుత్వ పాఠశాల లో, ఇంటర్ రామన్నపేట ప్రభుత్వ కళాశాల లో , డిగ్రీ హైదారాబాద్ లోని అంబేద్కర్ కళాశాల లో , లా డిగ్రీ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు. ఏపీపీ గా ఎంపికైన సందర్భంగా సిలివేరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.

## లక్ష్మీపురం గ్రామంలో అన్న ప్రసాద వితరణ

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో శరన్నవరాత్రులలో భాగంగా సామూహిక అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బుధవారం రోజు జరిగిన ఈ అన్నదాన కార్యక్రమానికి దుర్గాదేవి యూత్ ఆర్థిక సహకారాలు అందించగా, సర్దార్ వల్లభాయ్ పటేల్ (ఎస్ వి పి) యూత్ వారు తమ వంతు సహకారాన్ని అందించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో సర్వారం, లక్ష్మీపురం, సుభాష్ నగర్, అబ్బిరెడ్డి గూడెం, గరిడేపల్లి, అప్పన్నపేట గ్రామాల నుండి దాదాపు 3500 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. చిన్న గ్రామమైన లక్ష్మీపురం గ్రామంలో ఇంత భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడాన్ని పలువురు అభినందిస్తున్నారు.



## యోగాభ్యాసం అందరికీ అనివార్యం : యోగ గురూజీ నారాయణస్వామి



**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేటమండలం కొడవటూరులో ఆరోగ్యాన్ని కోరుకునే స్త్రీ పురుషులందరూ యోగాభ్యాసం అనివార్యంగా అభ్యసించాలని యోగా గురుజి నారాయణ స్వామి అన్నారు. బచ్చన్నపేట మండలం కోడవటూరు దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణ శిబిరంలో వారం రోజులపాటు ఆయన శిక్షణ ఇచ్చారు. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాభ్యాసం పట్ల ఆసక్తి చూపాలని కోరారు. యోగా అభ్యాసం చేయడం వల్ల లభించే లాభాలతో పాటు ఆరోగ్యంగా ఉండగలమనే దానికి అనేక విషయాలను ఆయన వివరించారు. యోగాభ్యాసం చేయడం వల్ల విద్యార్థులకు చదువుల పట్ల ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుదల తదితర ఉపయోగాలు ఉంటాయని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ సూర్య నమస్కారం చేయడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. యాదాద్రి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో "మహర్షి పతాంజలి సనాతన యోగా మరియు వేదాంత ప్రచార సమితి" స్థాపించి ప్రజలు కోరినచోట్ల యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అవసరార్థులు తమ ఆశ్రమానికి ఎల్లవేళలా ఆహ్వానితులేనని ఆయన తెలిపారు. వారం రోజుల పాటు జరిగిన ఈ శిబిరంలో పాల్గొని లబ్ధి పొందిన యువకులు ఆరోగ్యంగా ఉండి ఐశ్వర్యవంతులు కావాలని ఆయన ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.



## పండుగ పూట పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

శ్రీ మాత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా వారి సంస్థ ద్వారా 22వ డివిజన్లోని పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్ స్వామి పాల్గొని వారికి బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిప్ప వెంకటేశ్వర్లు సంస్థ నిర్వాహకులు ముద్దసాని మల్లిక ప్రధాన కార్యదర్శి నన్నపు సంజీవ రావు కొత్తగట్టు కళ, శారద రమాదేవి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు..



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# మహిళలకు రక్షణ కరువు



కోల్‌కతా ఆర్.జి.కర్ మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థినిపై అత్యంత అమానుషంగా జరిగిన సామూహిక అత్యాచారం దేశాన్ని దిగ్ర్భాంతికి గురిచేసింది. 2012లో ఢిల్లీ సమీపంలో ప్రైవేట్ బస్సులో జరిగిన గ్యాంగ్ రేప్‌పై దేశ రాజధానిలో నెల రోజుల పాటు భారీ పోరాటం జరిగింది. దీనినే నిర్భయ కేసు అంటాం. ప్రాణాలు రక్షించే డాక్టర్లకే రక్షణ లేదని మెడికో విద్యార్థిని ఉదంతం తెలియచెప్పింది. మహిళల రక్షణకై చేసిన చట్టాలు, వేసిన కమిటీలన్నీ వృథాగానే మిగిలాయి. శ్రామిక మహిళలపై పని ప్రదేశాల్లో నానాటికీ అత్యాచారాలు పెరుగుతూనే ఉన్నాయి. 2022 కంటే 2023లో ఇవి 31 శాతం పెరిగాయని ప్రభుత్వ నివేదికలు తెలియజేస్తున్నాయి.మన దేశంలో సగటున ప్రతి 15 నిమిషాలకు ఒక అత్యాచారం జరగడం అత్యంత విషాదకరం. మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా పనిచేస్తున్నారు. ప్రత్యేకంగా ఆరోగ్య రంగంలో రాత్రింబవళ్లు పని చేయాల్సి ఉంటుంది. మెడికో విషయంలో కూడా 36 గంటలు నిరవధికంగా పనిచేయాల్సి రావడం, ప్రత్యేకమైన విశ్రాంతి గది లేకపోవడం, భద్రతా సిబ్బంది లేకపోవడం, సి.సి కెమెరాలు లేకపోవడం ఈ విషాదానికి కారణం. పని ప్రదేశాల్లో వేధింపులే కాకుండా 2019-2021 సంవత్సరాల మధ్య 13.13 లక్షల బాలికలు, మహిళలు మన దేశంలో అదృశ్యమయ్యారు. ఇందులో అత్యధిక మందిని వ్యభిచారం కోసం ఇతర ప్రాంతాలకు, ఇతర దేశాలకు కూడా తరలిస్తున్నారు. అదృశ్యమైన వారిలో మధ్యప్రదేశ్‌కు చెందిన వారు అత్యధికంగా ఉన్నారు. పని ప్రదేశాలే కాకుండా సొంత ఇళ్లల్లో కూడా మహిళలకు భద్రత లేకుండా పోయింది. దేశంలో జరుగుతున్న అత్యాచారాల్లో 80 శాతం తెలిసిన వారు, వారి కుటుంబ సభ్యుల ద్వారానే జరుగుతున్నాయి. అత్యాచారాలకు గురైన ప్రతి ముగ్గురిలో ఒకరు గృహ హింస బాధితురాలు. కొట్టడం, కాల్చడం, అత్యాచారం వల్ల ప్రతి 6 గంటలకు ఒక యువతి లేదా వివాహిత మరణిస్తున్నారు.

నేటికీ భూస్వామ్య విధానాల మూలాలు ఉన్న దేశం మనది. భూస్వామ్య భావాల ప్రభావం ఇప్పటికీ కొనసాగుతోంది. ఇది పురుషాధిక్యత సమాజం. స్త్రీలను రెండో తరగతి పౌరులుగాను, మహిళల శరీరాలను అందమైన వస్తువులుగాను చూపిస్తోంది. 'లక్ష్మణ రేఖ' దాట కూడదని గీతలు గీస్తున్నారు. మూఢ విశ్వాసాలు, సాంప్రదాయాల పేరుతో మహిళల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరిస్తున్నారు. ఇదే సంస్కృతిని సినిమాలు, సాహిత్యం, టీవీ సీరియళు ప్రతిబింబిస్తున్నాయి. అత్యాచారాలు చేసిన వారినే వివాహం చేసుకోమని కొంతమంది పెద్దలే బాధిత మహిళలకు సూచిస్తున్న ఘటనలనూ చూస్తున్నాం.మన దేశంలో ఆస్తి హక్కు, సమాన అవకాశాలు, వివాహం, వారసత్వం లాంటి అనేక అంశాల్లో మహిళలను తక్కువగా చూస్తున్నారు. ఈ విధానాలను పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి పెంచి పోషిస్తోంది. అత్యంత క్రూరమైన అత్యాచార కేసులైన కథువా, ఉన్నావో, హత్రాస్, బిల్కిస్ బానో ఘటనలలో ప్రభుత్వం బాధితుల పక్షాన కాకుండా నేరస్తుల వైపు నిలిచింది. మణిపూర్ మహిళల మానభంగాల విషయంలోనూ, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా మహిళా రెజ్లర్లు చేసిన పోరాటాల సమయంలోనూ ప్రధానితో సహా బిజెపి నాయకులు నోరు మెదపలేదు.కేరళ వామపక్ష ప్రభుత్వం నియమించిన జస్టిస్ హేమ కమిషన్ నివేదికపై నేడు మన దేశంలో పెద్ద చర్చ సాగుతోంది. మళయాల చలనచిత్ర రంగంలో జరిగిన లైంగిక వేధింపుల వెనుక దాగిన అనేక విషయాలను ఈ కమిటీ వెల్లడించింది. దాని పరిష్కారాలను కూడా ప్రతిపాదించింది. అన్ని రాష్ట్రాలు ఈ సిఫార్సులను అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అత్యాచారాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. శ్రామిక మహిళలకు విశ్రాంతి గదులు, ప్రత్యేక మరుగుదొడ్లు ఉండాలి. బహిరంగ ప్రదేశాల్లో రాత్రి సమయాల్లో వెలుతురు ఉండాలి. రవాణా సందర్భంగా అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలి. శ్రామిక / విద్యార్థి మహిళలకు ప్రత్యేక హాస్టళ్లు తగినంతగా ఉండాలి.చట్టాలు చేసినా మహిళలకు ప్రభుత్వాలు రక్షణ కల్పించలేక పోయాయి. నిర్భయ చట్టాన్ని, వర్మ కమిషన్ సిఫార్సులను అమలు చేయలేదు. సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా పెద్ద పోరాటమే జరగాల్సి వుంది.

## కొబ్బరి చెట్లపై పిడుగు




**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామపంచాయతీ పదవవార్డు అంబేద్కర్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం రెండుచోట్ల ఇళ్ల ఆవరణలోని కొబ్బరి చెట్లపై బుధవారం పిడుగుపడింది. దీంతో గ్రామ ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.పత్తి పురం యాకయ్య, మహంకాళి పేరెల్లిల రెండు కొబ్బరి చెట్లు పిడుగుపాటుకు కాలిపోయాయి. ఎలాంటి ప్రాణనష్టం జరగక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## ఈతకు వెళ్లి వ్యక్తి మృతి...

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

ఓబులాపూర్ గ్రామానికి చెందిన జక్కుల ఎల్లయ్య తండ్రి బక్కయ్య వయసు 38 సంవత్సరాలు గురువారం ఉదయము 9 గంటల సమయంలో తన ఊరిలోని కొత్తచెరువు వద్దకు తన అన్న కొడుకు భాను కు ఈత నేర్పడానికి తీసుకెల్లగా ప్రమాదవశాత్తు జక్కుల ఎల్లయ్య చెరువులో పడి చనిపోయడని అని తన తల్లి చెక్కుల ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఎస్సై మాట్లాడుతూ పిల్లలకు స్కూల్ కు సెలవులు ఉండడం వల్ల చెరువుల దగ్గరికి వెళ్లి ఈత కు ప్రయత్నిస్తుంటారు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని ప్రాణాల మీదికి తెచ్చుకోకూడదని తెలిపారు.



# కొరివి దయ్యం కొలువులివ్వలే

- వారిని తీర్చిదిద్దే బాధ్యత టీచర్లుగా మీపైనే ఉంది
- సమాజంలో బడులే కీలక భూమిక పోషించాలి
- కొరివి దయ్యాన్ని నమ్ముకోవడం వల్లనే ఉద్యోగాలు రాలే
- ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పర్చేలా చర్యలు
- డిఎస్సీ నియాక పత్రాల అందచేతలో సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సమర్థులైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ స్వయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే.. ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషిచేయండని సూచించారు. నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజినీర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి. స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బ్జడెట్‌లో రూ.25వేల కోట్లు కేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నాం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి కొరివి దెయ్యాన్ని తెచ్చుకున్నట్లుగా బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక ప్రక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేశాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొరివి దెయ్యాలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డీఎస్సీ విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లల్లో కారం పెట్టుకొంటారు. ఎంపీగా కవిత ఓడిపోగానే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కుమార్తెకు మాత్రం 6 నెలల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల మేలు కోసం విశ్రాంతి తీసుకోకుండా శ్రమిస్తున్నాం. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలి. తెలంగాణ సమాజంపై బీఆర్ఎస్‌కు ఎందుకంత కోపం? ఏడు లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు పోయాయి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మా ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆర్ఎస్ అంటోంది.. ఇది న్యాయమా? బీఆర్ఎస్‌కు అధికారం రాదు.. తెలంగాణ ప్రజలు ఇవ్వరని మరోమారు స్పష్టం చేశారు. విద్యార్థులకు సాంకేతిక శిక్షణ ఇచ్చి.. ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తాం. రాష్ట్రంలో ఏటా 1.10లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ పట్టాలు పొందుతున్నారు. నైపుణ్యాలు పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ప్రారభించాం. స్కిల్ వర్సిటీ ద్వారా సాంకేతిక నైపుణ్యం అందిస్తున్నాం. ఒలింపిక్స్ వేదికల్లో దేశం పరిస్థితి ఏంటో చూశాం. నాలుగు కోట్లు జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే.. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బానిసలయ్యారు. వ్యసనాలకు బానిసలై.. యువత తప్పుదోవ పడుతున్నారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అ÷-లథెట్లకు బంగారు పతకాలు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఆచార్య కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.





# బతుకమ్మకు ఎంతో విశిష్టత

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉందని అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణ చంద్ర తో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకోవడం సంతోషమని అన్నారు. ముఖ్యంగా జిల్లాలోని వివిధ శాఖల మహిళ అధికారులు ,ఉద్యోగినిలు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ ఉత్సవాలను



ఘనంగా నిర్వహించినందుకు వారిని అభినందించారు.బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ ఉత్సవాలు వల్లభరావు చెరువు దగ్గర నిర్వహించడం జరుగుతుందని, అక్కడ కూడా పట్టణ మహిళలతో పాటు, ఆయా శాఖల మహిళా ఉద్యోజనులు బతుకమ్మలతో పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర మాట్లాడుతూ బతుకమ్మ ప్రత్యేకంగా పూల పండుగని, దీనికి ఎంతో విశిష్టత ఉందని అన్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం నాటితో అమ్మవారు చివరి అలంకరణకు రావడం జరుగుతుందని, మహిళలందరూ పెద్ద ఎత్తున బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలలో బహుమతుల అందజేశారు కాగా బాలసదనం బతుకమ్మ మొదటి బహుమతిని గెలుచుకోగా ,ఆర్డీవో కార్యాలయం రెండవ



బహుమతిని, మున్సిపల్ కమిషనర్, మెప్మా మూడో బహుమతిని గెలుచుకున్నాయి. విద్యుత్ శాఖ, ఐసీడీఎస్ తిప్పర్తి శాఖలు కన్సోలేషన్ బహుమతులను గెలుచుకున్నాయి .ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# ఆట



# ఐసీసీ నుంచి ఊహించని గిఫ్ట్ పట్టేసిన హార్దిక్ పాండ్యా

**అక్షిత ప్రతినిధి :**

ఐసీసీ కొత్త ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసింది. తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు ఊహించని సర్‌ప్రైజ్ పొందారు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దూసుకొచ్చాడు. ఐసీసీ కొత్త ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసింది. తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు ఊహించని సర్‌ప్రైజ్ పొందారు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దూసుకొచ్చాడు. బంగ్లాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో 39 పరుగులతో విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడిన హార్దిక్.. బౌలింగ్‌లోనూ 1 వికెట్ తీయగలిగాడు. తన ఆటతో జట్టుకు విజయాన్ని అందించిన పాండ్యా.. ప్రస్తుతం టీ20 ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్ జాబితాలో 4 స్థానాలు ఎగబాకి 3వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగే మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ హార్దిక్ తన ప్రదర్శనను కొనసాగిస్తే నంబర్ 1గా నిలిచే అవకాశం ఉంది. హార్దిక్ 216 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో ఉండగా, ఇంగ్లండ్‌కు చెందిన లియామ్ లివింగ్‌స్టన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆయనతో పాటు నేపాల్‌కు చెందిన దీపేంద్ర సింగ్ ఐరీ రెండో స్థానంలో ఉన్నారు. దానికితోడు బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో రవీంద్ర



జడేజా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. దానిని సద్వినియోగం చేసుకున్న జడేజా టెస్టు ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌గా కొనసాగుతున్నాడు. 468 రేటింగ్ పాయింట్లతో జడేజా మొదటి స్థానంలో ఉండగా, 358 రేటింగ్ పాయింట్లతో ఆర్ అశ్విన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే, బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన చేసిన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, ఐసీసీ టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో కూడా చాలా ప్రయోజనం పొందాడు, ప్రస్తుతం, బుమ్రా 870 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో ఉన్నాడు. అతనితో పాటు బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచిన యశస్వి జైస్వాల్ ఐసీసీ టెస్టు బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో 2 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం జైస్వాల్ 792 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ వేదిక మార్పు

**అక్షిత ప్రతినిధి :**

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సన్నాహాల్లో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బిజీగా ఉంది. ఈ ఐసీసీ టోర్నీ వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనుంది. అయితే, టీమ్ ఇండియా భాగస్వామ్యానికి సంబంధించి ఇప్పటికీ పరిస్థితి స్పష్టంగా లేదు. 2008 నుంచి భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించలేదు. ఇలాంటి పరిస్థితుల్లో 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్ వెళ్లే అవకాశాలు చాలా తక్కువ. ఇదిలా ఉంటే, ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు సంబంధించి ఒక పెద్ద అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ టోర్నీ చివరి మ్యాచ్ పాకిస్థాన్ వెలుపల నిర్వహించే అవకాశం ఉంది. భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య సంబంధాలు చాలా కాలంగా బాగా లేవు. దీని కారణంగా భారత జట్టు ఈ దేశంలో పర్యటించలేదు. ఈ కారణంగా, రెండు జట్ల మధ్య ఎటువంటి సిరీస్‌లు జరగడం లేదు. ఐసీసీ టోర్నమెంట్లు, ఆసియా కప్ సమయంలో మాత్రమే భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్‌లు జరుగుతాయి. టెలిగ్రాఫ్ నివేదిక ప్రకారం, ఈ టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో ఆడవచ్చు. ఈ టోర్నీ చివరి మ్యాచ్ లాహోర్‌లో జరగనుంది. అయితే, టీమ్ ఇండియా ఫైనల్ చేరితే ఫైనల్ మ్యాచ్ కూడా పాకిస్థాన్ బయటే జరగడంతో ఈ మ్యాచ్ దుబాయ్‌లోనే జరిగే అవకాశం ఉంది. ఇటువంటి పరిస్థితిలో, టీమ్ ఇండియా తన గ్రూప్ దశ మ్యాచ్‌లన్నింటినీ పాకిస్తాన్ వెలుపల ఆడుతుంది. సెమీ–ఫైనల్‌కు చేరుకున్న తర్వాత కూడా వేదికలో మార్పులు చేయవచ్చని నమ్ముతారు. ప్రస్తుతం రెండు సెమీఫైనల్‌లు పాకిస్థాన్‌లో మాత్రమే జరగాల్సి ఉంది. 2023 ఆసియా కప్‌కు ఆతిథ్యం కూడా పాకిస్థాన్‌కే దక్కింది. అయితే అప్పటికి కూడా భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించలేదు. టోర్నమెంట్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించారు. టీమిండియా తన అన్ని మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడింది. ఫైనల్ కూడా ఇక్కడ జరిగింది. అంటే అదే ఫార్ములా మరోసారి ప్రయత్నించవచ్చు. దాదాపు 8 ఏళ్ల నిరీక్షణ తర్వాత మళ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ రాబోతోంది. అదే సమయంలో, ఈ టోర్నమెంట్ గత 29 ఏళ్లలో పాకిస్తాన్ గడ్డపై జరిగిన మొదటి %×జజ% ఈవెంట్ కూడా. ముసాయిదా షెడ్యూల్ ప్రకారం, టీమ్ ఇండియా తన అన్ని మ్యాచ్‌లను లాహోర్‌లో ఆడాలి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో టీమిండియా తన తొలి మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత ఫిబ్రవరి 23న న్యూజిలాండ్‌తో రెండో మ్యాచ్ ఆడనుంది. అదే సమయంలో, టోర్నమెంట్ హోస్ట్, దాని చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో మార్చి 1న భారత్ గ్రూప్ దశలో మూడో, చివరి మ్యాచ్ ఆడనుంది. అయితే టీమ్ ఇండియా పాకిస్థాన్‌లో పర్యటించకపోతే ఈ మ్యాచ్‌లన్నింటి వేదికల్లో మార్పులు కనిపించవచ్చు.

# హార్దిక్ విషయంలో అత్యుత్సాహం వద్దు: ఆర్పీ సింగ్

**అక్షిత ప్రతినిధి :**

గ్వాలియర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టీ20లో భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. టీమిండియా విజయంలో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్‌లో 16 బంతుల్లో 39 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. పేస్ బౌలింగ్‌లో నో బ్యాక్ లుక్ షాట్‌తో హార్దిక్ తన సత్తా ఏంటో మరోసారి నిరూపించాడు. ఇక బౌలింగ్‌లో నాలుగు ఓవర్ల కోటాలో ఒక వికెట్ తీసి 26 రన్స్ ఇచ్చాడు. అయితే ఈ మ్యాచ్ ప్రదర్శన ఆదారంగా హార్దిక్ ఫామ్‌ను అంచనా వేయవద్దని భారత మాజీ ఫాస్ట్ బౌలర్ ఆర్పీ సింగ్ అంటున్నాడు. జియో సినిమాలో ఆర్పీ సింగ్ మాట్లాడుతూ%శొ% 'బంగ్లాదేశ్ లాంటి చిన్న జట్టుతో ఆడినప్పుడు ఆటగాడి ప్రదర్శనను జడ్జ్ చేయడం సరైంది కాదని నా అభిప్రాయం. బంగ్లా ఎలా ఆడుతుందో అందరం చూస్తున్నాం. అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించడం లేదు. ఇక్కడ హార్దిక్ పాండ్యాను తక్కువ చేయడం లేదు. అతడు అత్యుత్తమ ప్లేయర్. గతంలో ఇలాంటి ఇన్నింగ్స్‌లు ఎన్నో



ఆడాడు, ఆడగలడు కూడా. అయితే బంగ్లాపై విభిన్నమైన షాట్లను ఆడడంలో ఏమాత్రం ఆశ్చర్యం లేదు. అసలైన పరీక్ష పటిష్ఠ జట్టు ఎదురైనప్పుడే ఉంటుంది. ఈజీగా మ్యాచ్ గెలుస్తున్నామని తెలిసినప్పుడు ఓ బ్యాటర్ మరింత స్వేచ్ఛగా షాట్స్ ఆడుతాడు. ఒత్తిడి ఉన్నప్పుడే అసలు ఆట ఏంటో తెలుస్తుంది. బంగ్లా ఏ దశలోనూ టీమిండియాకు సవాల్ విసరలేదు' అని అన్నాడు. 'హార్దిక్ పాండ్యా కొట్టిన ఫోర్, సిక్స్ ఇక్కడ విషయం కాదు. హార్దిక్ నాలుగు ఓవర్లు బాగా బౌలింగ్ చేశాడు. బ్యాటింగ్‌లో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. గతంలో హార్దిక్ తన పూర్తికోటా ఓవర్లను వేయలేకపోయాడు. ఇప్పుడు అలవోకగా వేస్తున్నాడు. ఇది మనకు గుడ్‌న్యూస్. హార్దిక్ తన ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాడు. కానీ రాబోయే సిరీసుల్లోనూ రాణిస్తేనే.. అతడిపై ఓ అంచనాకు వస్తే బాగుంటుంది. హార్దిక్ విషయంలో అత్యుత్సాహం వద్దు' అని ఆర్పీ సింగ్ వివరించాడు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# బిజినెస్..

# 10 లక్షల కోట్లు ఉఫ్

## స్టాక్ మార్కెట్‌కు మిడిల్‌ఈస్ట్ దెబ్బ

## సెన్సెక్స్ 1,769, నిఫ్టీ 547 పాయింట్లు లాస్

**ముంబై,**

దేశీయ స్టాక్ మార్కెట్లకు మిడిల్‌ఈస్ట్ దెబ్బ గట్టిగా తగిలింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల దాడి మదుపరులను భయాందోళనలకు గురిచేసింది. అసలే సూచీలు ఆల్‌టైమ్ హైకి చేరిన దగ్గర్నుంచి లాభాల స్వీకరణ దిశగా అడుగులు వేస్తున్న ఇన్వెస్టర్లను ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ మేఘాలు మరింతగా ప్రభావితం చేశాయి. ఈ క్రమంలోనే గురువారం పెద్ద ఎత్తున పెట్టుబడుల ఉపసంహరణలకు దిగారు. దీంతో ఈక్విటీలకు వరుసగా నాల్గోరోజూ నష్టాలు తప్పలేదు.బాంబే స్టాక్ ఎక్సేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,769.19 పాయింట్లు లేదా 2.10 శాతం దిగజారి మూడు వారాల కనిష్ఠాన్ని తాకుతూ 82,497.10 వద్దకు పరిమితమైంది. గత నెల సెప్టెంబర్ 11 తర్వాత సూచీకి ఇదే అత్యల్ప స్థాయి. ఇక ఒకానొక దశలోనైతే 1,832.27 పాయింట్లు కోల్పోయింది. సెన్సెక్స్‌లోని 30 షేర్లలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ తప్ప మిగతావన్నీ నష్టాలనే మూటగట్టుకోవాల్సి వచ్చింది. మరోవైపు నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా దారుణంగా తగ్గింది. 546.80 పాయింట్లు లేదా 2.12 శాతం కూలింది. చివరకు 25,250.10 వద్ద స్థిరపడింది.

### ఆరంభం నుంచీ..

మంగళవారం రాత్రి ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణుల దాడి జరిగిన నేపథ్యంలో ఊహించినట్టుగానే గురువారం ఉదయం ఆరంభం నుంచే సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. బుధవారం గాంధీ జయంతి కారణంగా దేశీయ మార్కెట్లకు సెలవు. దీంతో ఆ ప్రభావం మరుసటి రోజు ట్రేడింగ్‌లో స్పష్టంగా కనిపించింది. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) తమ పెట్టుబడులను భారతీయ మార్కెట్ల నుంచి వెనక్కి తీసుకుంటూనే ఉండటం, మిడిల్‌ఈస్ట్ ఉద్రిక్తతలతో పెరిగిన ముడి చమురు ధరలు, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్‌వో) సెగ్మెంట్‌పై మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ తెచ్చిన కఠిన నిబంధనలు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. ఇక సెన్సెక్స్‌లో ఎల్‌అండ్‌టీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, టాటా మోటర్స్ షేర్లు భారీగా నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 2.27 శాతం, స్మాల్‌క్యాప్ 1.84 శాతం చొప్పున క్షీణించాయి. రంగాలవారీగా రియల్టీ (4.49 శాతం), క్యాపిటల్ గూడ్స్ (3.18 శాతం) అత్యధికంగా నష్టపోయాయి.

### లక్షల కోట్ల సంపద ఆవిరి

స్టాక్ మార్కెట్ల భారీ నష్టాల నడుమ మదుపరుల సంపద కూడా పెద్ద ఎత్తునే కరిగిపోయింది. ఈ ఒక్కరోజే దాదాపు రూ.10 లక్షల కోట్ల మేర హరించుకుపోయింది. బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.9,78,778.57 కోట్లు దిగజారి రూ.4,65,07,685.08 కోట్లకు పరిమితమైంది. మొత్తంగా గడిచిన నాలుగు రోజుల్లో సుమారు రూ.15 లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైపోవడం గమనార్హం.

### 14న హ్యుందాయ్ ఐపీవో!


ఈ నెల 14న హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ రావచ్చుని సమాచారం. దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా భారీ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు ఈ దక్షిణ కొరియా ఆటో దిగ్గజం సిద్ధమైన విషయం తెలిసిందే. ఏకంగా రూ.25,000 కోట్లతో వస్తున్నది మరి.



# కియా ఈవీ9.. ధర రూ.1.3 కోట్లు

**న్యూఢిల్లీ,**

దక్షిణ కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..దేశీయ మార్కెట్‌కు మరో ఈవీని పరిచయం చేసింది. ఈవీ 9 పేరుతో విడుదల చేసిన ఈ కారు ధర రూ.1.3 కోట్లుగా నిర్ణయించింది. ఇప్పటికే సంస్థ రూ.61 లక్షల విలువైన ఈవీ 6ని విక్రయిస్తున్న విషయం తెలిసిందే. విదేశాల నుంచి దిగుమతి చేసుకొని ఇక్కడ తయారు చేస్తున్నవి ఈ రెండు మాడళ్లు. దీంతోపాటు రూ.63.9 లక్షల ధర కలిగిన కార్నివాల్ లిమౌసైన్ మాడల్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కియా ఇండియా ఎండీ, సీఈవో గ్వాంగూలీ మాట్లాడుతూ వచ్చే ఏడాది మాస్ సెగ్మెంట్‌లో తొలి ఈవీ కారును విడుదల చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 2030 నాటికి వార్షిక విక్రయాలు 4 లక్షల యూనిట్లు లక్ష్యంగా పెట్టుకున్న సంస్థ ఇందుకోసం మాస్ సెగ్మెంట్‌లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని చూస్తున్నట్లు తెలిపారు.



# బతుకమ్మ సంబరాలకు అన్ని ఏర్పాట్లు

**చేర్యాల అక్టోబర్ 9 అక్షిత ప్రతినిధి:**



బతుకమ్మ వేడుకలు సందర్భంగా చేర్యాల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కుడి చెరువు వద్ద బతుకమ్మ సంబరాలకు కావలసిన ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి మరియు కమిషనర్ ఎస్ నాగేందర్ తో కలిసి పర్యవేక్షించినారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ చెరువు వద్దకు వచ్చే పట్టణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు బతుకమ్మ ఆడుకునే స్థలం వద్ద ఎలాంటి ఇబ్బందులు కలవకుండా , లైటింగ్స్, పెయింటింగ్స్ తో కూడిన అన్ని హంగులతో డెకరేషన్ ఏర్పాట్లను చేశామని, చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఆటపాటలతో సంతోషంతో బతుకమ్మ సంబరాలను జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జె ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, సిస్టం మేనేజర్ వెంకటేష్, మరియు ప్రియతమ్, లింగం, కృష్ణ, కరుణాకర్, పాల్గొన్నారు.

# అన్నీ దానాల కన్న అన్నదానం మీన్న

**-దుర్గామాత సన్నిధిలో అన్నదాన కార్యక్రమం**

**-దాతగా నిలిచిన కూనూరు సాయి కుమార్ గౌడ్ %ు% కుటుంబ సభ్యులు**

**- హాజరైన రామన్నపేట సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి.మల్లయ్య**

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**



మండలంలోని బోగారం గ్రామంలో శ్రీ రాఘవేంద్ర యూత్ (003/2017) అధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుదవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన దాత గా కూనూరు సాయి కుమార్ గౌడ్ మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.ముఖ్య అతిథులుగా హాజరైన రామన్నపేట సీఐ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి.మల్లయ్య లు పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సాయి కుమార్ గౌడ్ మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అని, ఎన్ని దానాలు చేసినా రాజీ పుణ్యం అన్నదానం చేయడం వల్ల లభిస్తుందని, ఎన్ని రకాల అవసరాలు తీర్చిన కానీ ఆకలితో ఉన్న వారి కడుపునిండా భోజనం పెట్టిన మంచిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం కాదు... హత్య ..భార్యను హతమార్చిన భర్త ..డీఎస్పీ రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



భార్యను కాల్వలో పడేసి చంపి ప్రమాదవశాత్తూ మరణించినట్టు చిత్రీకరించిన భర్తను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేములపల్లి మండలం రావువారిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి అనూష అంగన్వాడీ టీచర్ ను భర్త కెపేరబోయిన సైదులు ఆమెపై రోజు రోజుకు అనుమానం పెంచుకుని ఈ నెల5న కామేపల్లి అంగన్వాడి టీచర్స్ అదనపు బాధ్యతలు కెనిర్వహించి భర్త సైదులు వెంట తిరిగి రావువారిగూడెం వస్తూ రావులపెంట గ్రామం వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాల్వలో ఆమెను కొట్టి నెట్టివేసి తన బైక్ ను కాల్వలో పడేసి బైక్ తో కాల్వలో తాను పడి పోయినట్టు చిత్రీకరించాడని, నమ్మించే ప్రయత్నం చేశాడని ఆయన తెలిపారు. మృతదేహాన్ని పొనుగోడు చెరువులో లభ్యమైందని ఆయన తెలిపారు. అనుమనంపై భర్త సైదులును విచారణ జరపగా అనుమానంతోభార్యను చంపి మరో పెళ్లి చేసుకుందామనే ఉద్దేశ్యంతో ఇలా చేశానని ఒప్పుకున్నాడని ఆయన తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి అతని నుండి ఒక మోటార్ సైకిల్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కేసును చాకచక్యంగా ఛేదించిన రూరల్ సీఐ కె. వీరబాబు, వేములపల్లి, మాఢ్గులపల్లి ఎస్ఐలు డి.వెంకటేశ్వర్లు, కృష్ణయ్యలను డిఎస్పీ అభినందించారు. నిందితుడిని స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి పంపుతూ మేజిస్ట్రేట్ ఆదేశించారు.

# రైతుబంధు దుర్వినియోగం విచారణలో తహసిల్దార్ జయశ్రీ అరెస్ట్ ,రిమాండ్ కి తరలింపు

**చింతలపాలెం/ హుజూర్నగర్ అక్షిత ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లో గతంలో ధరణి ఆపరేటర్ గా పని చేస్తున్న జగదీష్ ప్రభుత్వ భూమిపై పలువురు కుటుంబ సభ్యుల పేర్లను ఎక్కించి. రైతుబంధు డబ్బులను దుర్వినియోగం చేశారని వార్తలు రావడంతో విచారణకి ఆదేశించిన కలెక్టర్ విచారంలో నిజమని తేలడంతో, గతంలో విధులు నిర్వహించిన తాసిల్దార్, ప్రస్తుతం నల్లగొండ జిల్లా అనుముల తాసిల్దార్ గా పనిచేస్తున్న జయశ్రీ ను అదుపులో తీసుకున్న పోలీసులు కోర్టు ముందు హాజరపరచడం జరిగింది.హుజూర్నగర్, బూరుగడ్డ రెవిన్యూ పరిధిలో 36.23 ఎకరాలకు ధరణి ద్వారా పాసుపుస్తకాలు పొంది రైతుబంధు నిధులు స్వాహా చేసిన ధరణి ఆపరేటర్ జగదీష్సుమారుగా రూ.14,63,004 లక్షల రైతుబంధు నిధులు మింగిన, ధరణి ఆపరేటర్ బంధువుల పేరిట 2019 పట్టాదారు పాసుబుక్కులు జారీ చేసిన తహసిల్దార్ జయశ్రీ పట్టాదారులు పేరుతో రైతుబంధు నిధులు స్వాహా చేయడంతో విచారణ చేసిన జిల్లా అధికార యంత్రాంగం ధరణి ఆపరేటర్ కి సహకరించారని పలు సెక్షన్ల మీద కేసు నమోదు చేసి 14 రోజుల రిమాండ్ కు తరలించారు .

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

ములుగు, అక్షిత బ్యూరో

ద్విచక్ర వాహనం అదుపుతప్పి కరెంటు స్తంభానికి ఢీకొట్టిన సంఘటన మల్లూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మంగపేట మండలం కొత్తూరు మొట్లగూడెం గ్రామానికి చెందిన పొదెం హరికృష్ణ, తండ్రి పేరు వెంకట నర్సయ్య వయసు సుమారు ( 25 సంవత్సరాలు) దసరా పండుగ సందర్భంగా పెరకలకుంట గ్రామానికి అత్తగారింటికి వెళుతున్న క్రమంలో సుమారు 3:00 సమయంలో మల్లూరు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు సమీపంలో ఎదురుగా వస్తున్న ఇసుక లారీలను తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపుతప్పి జాతీయ రహదారి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి ఒక్కసారిగా ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతని తల రోడ్డుకు బలంగా తాకడంతో నోటి నుంచి, ముక్కు నుండి రక్తస్రావం జరిగింది. వెంటనే స్థానిక యువకులు స్పందించి బాధ్యతాయుతంగా 108 కు సమాచారం అందించారు. అతనిని ప్రభుత్వ 108 వాహనంలో ఎక్కించి ఏటూరు నాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు. అంతేకాకుండా బాధితునితో పాటు గ్రామస్తులు ఎవరైనా రావాలని అంబులెన్స్ సిబ్బంది తెలుపగా అతని వెంట మల్లూరు గ్రామానికి చెందిన యువకులు కుంచనపల్లి అశోకు, బోళ్ల శశిధర్,గడ్డం ప్రశాంత్, పిట్టల సాయి, కొంతమంది మల్లూరు గ్రామస్తులు ఆసుపత్రికి చేర్చి మెరుగైన వైద్యం అందేలా చూడాలని డాక్టర్లను కోరారు.

# మాదక ద్రవ్యాలపై ఉక్కు పాదం మోపాలి

**మట్కా, గ్యాంబ్లింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి**

**అలవాటు పడిన నేరస్తులను ముందస్తుగా బైండోవర్ చేయాలి..**

**పండుగ సెలవుల దృష్ట్యా పెట్రోలింగ్, ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ పై దృష్టి సారించాలి..**

**సంగారెడ్డి అక్టోబర్ 09అక్షిత బ్యూరో:**






నూతన చట్టాల పై పూర్తి అవగాహన కలిగి ఉండి ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ ను త్వరితగతిన పూర్తి చేయాలి. జరిగిన నేరాలను డిటెక్ట్ చేయడానికి ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ జిల్లా పోలీసు కార్యాలయం నుండి పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన క్రైమ్ రీవ్యూ మీటింగ్ నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. యస్.హెచ్.ఒ. లు ప్రతి రోజు ఉదయం సిబ్బందితో రోల్ కాల్ నిర్వహించి, వారు చేయలసిన పని గురించి వివరిస్తూ ఎప్పటికప్పుడు వారికి సలహాలు సూచనలు చేయాలన్నారు. ప్రతి కేసులో యస్.హెచ్.ఒ నేరస్థలాన్ని సందర్శించి, నేరస్థల ఫోటోగ్రఫీ తీయించాలని, వీలైనంత తొందరగా నేరస్థలానికి చేరుకొని నేరస్థలాన్ని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ ను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని యస్. హెచ్.ఒ. లకు సూచనలు చేశారు. ఏ కేసులో ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని ఎస్పీ తన అనుభవ పూర్వక సలహాలు సూచనలు చేశారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను చేదించడానికి ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు. ముఖ్యంగా గంజాయి సాగు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని, జిల్లాలో ఎలాంటివి అక్రమ రవాణా జరగకుండా, తరచూ వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తూ, అనుమానిత వెహికిల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. మట్కా గ్యాంబ్లింగ్ నిర్వాసితులపై ప్రత్యేక నిఘా ఉంచి, ముందస్తుగా బైండోవర్ చేయాలని సూచించారు. నేరాలను అదుపు చేయడానికి, జరిగిన నేరాలను డిటెక్ట్ చేయడంలో సిసి కామెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ స్వచ్ఛందంగా సిసి కామెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. ఎక్కువగా ఆత్మహత్యలకు పురుగుల మందునే వినియోగిస్తున్నారని, ఆత్మహత్యలు నివారించడానికి ఫర్టిలైజర్స్ షాప్ యజమానులతో మాట్లాడి, అనుమానిత వ్యక్తులకు ఫర్టిలైజర్స్ అమ్మకుండా, రైతులకు మాత్రమే అమ్మే విధంగా గైడ్ చేయాలని సూచించారు. నూతన చట్టాల ప్రకారం అవసరం ఉన్న కేసులలో ముందస్తుగా డియస్పి నుండి అనుమతి పొంది ప్రథమ విచారణ చేసిన తరువాతనే కేసును నమోదు చేయాలని యస్.హెచ్.ఒ లకు సూచించారు.

# సుప్రీంకోర్టు తీర్పును దిక్కరించిన సీఎం రేవంత్ రెడ్డి..

**సీఎం వైఖరికి నిరసనగా జిల్లా కేంద్రంలో నల్ల జెండాలతో బారీ ర్యాలీ ప్రదర్శన**

**అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చి,మాట తప్పిన రేవంత్ రెడ్డి మాదిగల ఉగ్రత ఎంటో రూచి చుపిస్తం**

**. మైసగల్ల బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అద్యక్షులు**

**సంగారెడ్డి అక్టోబర్ 9 అక్షిత బ్యూరో:**





జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుండి బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు.. ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో.. మాదిగ ఉపకులాలతో భారీ స్థాయిలో నల్లజెండా నిరసన ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది.. ఈ నిరసనలో సందర్భంగా మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును వచ్చిన వెంటనే మొదటగా శాసనసభలో స్వాగతించి.. దేశంలో మొదట మేమే చేస్తామని రెండు నెలలు గడిచిన కాలయాపన చేస్తూ మాదిగలను భ్రమలో పెట్టి మాలలలో కొంతమంది పలుకుబడి కలిగిన నాయకులకు భయపడి వారితో పెట్టుకుంటే సీఎం సీటు పోతదని భయపడి.మాదిగ ఉపకులాలకు అన్యాయం చేస్తూ డీఎస్సీ లోఉద్యోగాలలో విద్య రంగంలో నోటిఫికేషన్లను భర్తీ చేస్తూ మాదిగల నోటికాడి కూడును మాలలకు దోచిపెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి.. నిర్లక్ష్యాన్ని విడనాడి ఏ సుప్రీంకోర్టు తీర్పు అయితే ఇచ్చిందో ఆ తీర్పును అందుకున్న ఇతర రాష్ట్రాలైన పంజాబ్ , తమిళనాడు ఎస్సీ వర్గీకరణను అమలు పరుస్తున్నాయి.. ఖబర్దార్ తక్షణమే ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ తీసుకొచ్చి రాష్ట్రంలో అమలు చేయకపోతే నీ కాంగ్రెస్ పార్టీ నీ సీఎం సీటు ను కదిలించే సత్తా ఈ రాష్ట్రంలో కేవలం మందకృష్ణ మాదిగకు ఉందని హెచ్చరించారు. అబ్రహం మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ అక్రమంగా మందకృష్ణ మాదిగని అరెస్టు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది పిరికిపంద చర్యగా అభివర్ణిస్తున్నాము.జిల్లా సంబంధించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఎస్సీ వర్గీకరణ పై స్పందించాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవోకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ నిరసనలో భారీ స్థాయిలో మాదిగ ఉపకులాల జన సమీకరణతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కశపాగ ఇమ్మయ్య , వెణు మాదిగ,అబ్రహం మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు,పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు, మాతంగి చిరంజీవి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,దేవులపల్లి మహేష్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుమ్మరి పల్లవి మహాజన్ ఎమ్మెమ్మెస్ జిల్లా అధ్యక్షురాలు, సాదకుల క్రిష్ణ మాదిగ ఎంఎస్పి సినియర్ నాయకులు, మీది దోడ్డి రాజీవ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు,ఉల్లస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, అలిగె రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, గంగేరి అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి టౌన్ కన్వీనర్, ముక్కగల్ల బిక్షపతి మాదిగ ఎంఎస్పి నాయకులు, మెల్లి నవీన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిన్నారం మండల కన్వీనర్, రాంచందర్ మాదిగ ఎంఈఎఫ్ నాయకులు, మరియు సునీల్ మాదిగ, మల్లేష్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, సుదిష్ మాదిగ, యేసు మాదిగ,ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విధేయతకు పట్టం

**నేడు మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ గా బైరు హరినాథ్ బాబు ప్రమాణస్వీకారం**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం పరిధిలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన రైతు బిడ్డ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరు హరినాథ్ బాబు నియామకమైనారు. నేడు మార్కెట్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఖమ్మం రూరల్ మండలంలో పాలేరు నియోజకవర్గంలో మొదటి నుంచి కరుడ గట్టిన కాంగ్రెస్ వాదిగా పేరున్న బైరు హరినాథ్ బాబు విధేయతకు పట్టం కట్టారు.ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి సర్పంచ్ గా పనిచేసిన అనుభవం సైతం ఉంది. రైతు బిడ్డగా వ్యాపారవేత్తగా అంచలంచలుగా ఎదిగి నేడు మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేయనున్నారు.దీంతో పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

# సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి..డిఐఆర్ఆర్ శాస్త్రవేత్త డాక్టర్ చిన్నినాయక్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

వరి పంటకు ఆశిస్తున్న తెగుళ్లను గమనించి వెంటనే సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని డిఐఆర్ఆర్ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చిన్నినాయక్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం గ్రామంలో వరిపంటకు సోకిన గోధుమ రంగు దోమను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ వేడి, ఉబ్బ వల్ల తెగుళ్ళ సోకుతున్నాయని నివారణోపాయాలు చేపట్టాలని రైతులను కోరారు. పొలాన్ని ఆరబెట్టాలని, వరి దుబ్బులు తడిచేలా పెగ్జిలాన్ 10 శాతం ఏకరాకు 94 మిల్లి గ్రాములు, మార్చి మార్చి పిచికారీ చేయాలని కోరారు. అదే విధంగా పొట్టకుళ్ళు, కాండం కుళ్లు, పాము పొడల నివారణకు మోక్జానోబోల్ 4 శాతం జినెబ్ 68 శాతం 500 గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలని కోరారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి డి. సైదానాయక్? ఎఇఓలు షఫీ, రమేష్, శ్రీనివాసరావు, బాలునాయక్ లున్నారు.



# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించినరాష్ట్ర విద్యుత్ శాఖ మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట అక్షిత బ్యూరో**

సూర్యాపేట పట్టణంలోని స్థానిక ఎనిమిదో వార్డు ఇందిరమ్మ కాలనీ ఫేస్ టూ లో దుర్గా మాత నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండపం వద్ద సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డిఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. దుర్గదేవి అమ్మవారి కరుణ కటాక్షాలు ఎల్లప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కడారి సతీష్ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మామిడాల చంటి, ఆనంద్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com




# దేవర విజయోత్సవ వేడుక

## సక్సె మీట్ పెట్టలేక పోయామన్న నాగవంశీ

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ సినిమా సక్సెస్ మీట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై నిర్మాత నాగవంశీ పోస్ట్ పెట్టారు. ఈ ఈవెంట్‌ను భారీగా నిర్వహించాలని అనుకున్నప్పటికీ అనుమతులు లభించలేదని తెలిపారు. సక్సెస్ మీట్‌ను నిర్వహించలేకపోతున్నందుకు అభిమానులను క్షమాపణలు కోరారు. 'దేవర'ని ఈ స్థాయిలో ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంలో సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు. ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించలేకపోవడంతో విజయోత్సవ వేడుకనైనా ఘనంగా చేయాలని ఎన్టీఆర్ ఎంతో భావించారు. మేము ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ దసరా, దేవీ నవరాత్రి ఉత్సవాలు ఉన్న కారణంగా మా వేడుకకు రెండు తెలుగు రాష్ట్రాల్లో బహిరంగ వేదికలకు అనుమతులు పొందలేకపోయాం. ఈ పరిస్థితి మా నియంత్రణలో లేదు. ఈ ఈవెంట్‌ను నిర్వహించలేకపోతున్నందుకు అభిమానులను క్షమాపణలు కోరుతున్నాం. వేదిక అనుమతి కోసం మేము ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నాం. మీ ప్రేమతో ఎన్టీఆర్ మరింత ఎత్తుకు ఎదగాలని ఆశిస్తున్నానని పోస్ట్ పెట్టారు. ప్రీ సేల్ బుకింగ్స్‌లోనే హవా కొనసాగించిన 'దేవర'.. విడుదలయ్యాక కూడా మంచి కలెక్షన్లు సొంతం చేసుకుంటోంది. ఇప్పటివరకు రూ.396 కోట్లు వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం తాజాగా ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో ఎన్టీఆర్ సరసన జాన్వీకపూర్ అలరించగా విలన్‌గా సైఫ్ అలీఖాన్ కనిపించిన సంగతి తెలిసిందే.



# విజయ్ 69లో భాగమైన పూజ.. మమితా

తమిళ నటుడు విజయ్, హెచ్.వినోద్ దర్శకత్వంలో ఓ చిత్రం ప్రకటించిన విషయం తెలిసిందే. 'విజయ్ 69' అనేది వర్కింగ్ టైటిల్. విజయ్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టే ముందు.. ఆయన నటించే ఆఖరి చిత్రం ఇదే కావడంతో సినిమాపై అంచనాలు భారీస్థాయిలో ఉన్నాయి. బాబీ డియోల్ ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రను పోషిస్తున్నారని మేకర్స్ ఇది వరకే ప్రకటించారు. తాజాగా, ఈ సినిమాలో డైరెక్టర్ గౌతమ్ వాసుదేవ్ మీనన్, హీరోయిన్ పూజ హెగ్డే, మమితా బైజు భాగం అవుతున్నట్లు నిర్మాత వెంకట్.కె.నారాయణ్ ఇన్‌స్టాగ్రామ్‌లో వెల్లడించారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ పాన్ ఇండియన్ సినిమా వచ్చే ఏడాది అక్టోబరులో విడుదల కానుంది. కాగా, విజయ్ సరసన పూజ హెగ్డే ఇంతకుముందు 'బీస్ట్' చిత్రంలో నటించారు.



# ఆ సెంటిమెంట్ ఫాలో అవుతున్నా

'గతంలో 'హ్యాపీడేస్', 'శతమానం భవతి' చిత్రాలను ఓవర్సీసలో ముందుగా రిలీజ్ చేశాను. ఆ సెంటిమెంట్‌తోనే 'జనక అయితే గనక' సినిమాను ముందుగానే అంటే ఈ నెల 10న ఓవర్సీసలో విడుదల చేస్తున్నాం. 12న ఇక్కడ రిలీజ్ చేస్తాం' అని చెప్పారు దిల్ రాజు. సుహాస్, సంగీర్తన జంటగా నటించిన 'జనక అయితే గనక' చిత్రాన్ని సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వంలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. దిల్‌రాజు మాట్లాడుతూ 'ఇప్పటికే చాలా మందికి సినిమా చూపించాం. పూర్తి వినోదభరితంగా ఉంటుంది. అందరినీ అలరించే సినిమా అవుతుంది' అన్నారు. హీరో సుహాస్ మాట్లాడుతూ 'ఈ సినిమా ఎవరినీ నిరాశ పరచదు. చూసిన వాళ్లు బాగుందని చెబుతున్నారు. ఆడియన్స్ రియాక్షన్ ఎలా ఉంటుందా అని అక్టోబర్ 12 కోసం వెయిట్ చేస్తున్నా' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో హర్షిత్‌రెడ్డి, సంగీర్తన, సందీపరెడ్డి కూడా పాల్గొన్నారు.

# సినిమా మీద నమ్మకంతోనే అలా చెప్పా



'ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రామ్‌గోపాల్ వర్మగారు హీరో క్వాలిటీస్ ఉన్నాయని నా గురించి చెప్పడం సంతోషంగా ఉంది. 'ఈ సినిమాకు మీకు నచ్చకపోతే టికెట్‌ను ఫొటో తీస ఇన్‌స్టా ద్వారా పంపండి. డబ్బులు తిరిగి ఇచ్చేస్తా' అని ఆ వేదిక మీద చెప్పా. సినిమా మీద నమ్మకంతో నే అలా చెప్పా' అన్నారు కొత్త హీరో చంద్రహాస్. తను నటించిన 'రామ్‌నగర్ బన్నీ' సినిమా శుక్రవారం విడుదలవుతున్న సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ' అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమాతో నేను పరిచయం కావడం ఆనందంగా ఉంది. రిలీజ్ డేట్ అనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఎగ్జిటింగ్‌గా ఉంది. సినిమా బాగా రావడంతో ఆందరం కాన్ఫిడెన్స్‌తో ఉన్నాం' అన్నారు. 'సినిమాలో సూపర్‌హీరోగా కనిపించను, ఒక సాధారణ యువకుడిగాలా జీవన పోరాటం చేస్తుంటాను. సినిమాలో నలుగురు హీరోయిన్లు ఉన్నారు. ఎలాంటి అసభ్యత లేదు.



# అయితే నన్నెందుకు పిలిచారు

సినీ నటి మీనా ఇటీవలే దుబాయ్‌లో జరిగిన ఐఫా 2024 వేడుకలో పాల్గొన్నారు. అక్కడ ఆమె మాట్లాడిన మాటలు హాట్ టాపిక్‌గా మారాయి. ఈ వేడుకలో మీనా మాట్లాడుతున్న సందర్భంలో ఒక రిపోర్టర్ మీనాని హిందీలో మాట్లాడమని అడిగారు. దానికి ఆమె సమాధానమిస్తూ "ఇది కేవలం హిందీ వేడుకా? అయితే నన్నెందుకు ఆహ్వానించారు" అని రిపోర్టర్‌పై సీరియస్ అయ్యారు. అదే వేదికపై అమె మాట్లాడుతూ" దక్షిణాది సినిమాలు, ప్రజలు అద్భుతం. నేను దక్షిణాది నటిని అయినందుకు గర్వపడుతున్నా. ఐఫా ఉత్సవాలు నార్త్.. సౌత్ అంటూ తేడా లేకుండా సినీ పరిశ్రమలోని అందరినీ కలుపుతోందని.. ఈ వేడుకకు వచ్చి పరిశ్రమలోని అందర్నీ కలుసుకోవడం ఆనందంగా ఉంది" అని చెప్పారు.

# అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు..

## వేడుకల్లో పాల్గొన్న దుండిగల్ పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ..





మేడ్చల్, అక్షిత బ్యూరో :

దుండిగల్ పురపాలక కార్యాలయం ఆవరణలోఅంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు.ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న దుండిగల్ పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఆటా పాటలతో ఘనంగా సంబురాలు జరిపారు. అనంతరం చైర్ పర్సన్ కృష్ణవేణి మాట్లాడుతూ. ఆత్మ గౌరవ పత్రిక అయినటువంటి బతుకమ్మ వేడుకల్లో తీరక్క రంగు పూలతో తొమ్మిది రకాల పూలు బతుకమ్మ పేర్చి పూజించి ఆటపాటలతో ఘనంగా బతుకమ్మ సంబరాలు మన సాంప్రదాయాలను అందించవలసిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రమాదేవి, పీసరి బాలమని కృష్ణా రెడ్డి, కమిషనర్ కల్వకుంట్ల కే. సత్యనారాయణరావు ఆర్.వో సునంద, మెప్మా ఆర్పి రిసోర్స్ పర్సన్ లు మహిళా నాయకురాలు సీఈవో మంజుల మెగావత్ శాంత రాణి మునిసిపల్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు..

# అమ్మవారి దయతో చేపట్టిన ప్రతీ కార్యంలో విజయం చేకూరాలి .ఎమ్మెల్యే..





మేడ్చల్,అక్షిత బ్యూరో :

దుండిగల్ పురపాలక పరది డి.పోచంపల్లి లో ఆర్.కే ఎంటర్ప్రైజెస్ ఎర్త్ మూవింగ్ స్పేర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజశ్యామల యాగానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగాగురువారం హాజరై శ్యామలాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రాజశ్యామలాదేవి కృపతో చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, అగ్రికల్చర్ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్,కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, గోపాల్ రెడ్డి, నిర్వాహకులు రాంబాబు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలంతా సంతోషంగా ఉండేలా చూడు తల్లి ఎమ్మెల్యే...

మేడ్చల్, అక్షిత బ్యూరో :

దుండిగల్ పురపాలక పరిధి మల్లంపేట్ లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి వేడుకల్లో అమ్మవారు సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. ఈ నవరాత్రి వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ దేవీ నవరాత్రులలో భాగంగా గురువారం. అమ్మవారు సరస్వతి అవతారంలో ఉంటూ విద్యాబుద్ధులు ప్రసాదించే తల్లిగా పూజలందు కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంబిపూర్ కృష్ణ అర్కల అనంతస్వామి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# 12 బెటాలియన్‌కు మంచి పేరు









## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

రాష్ట్రంలోనే 12 బెటాలియన్ కు మంచి పేరు ఉందని రాష్ట్ర రోడ్లు,భవనాలు ,సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం అన్నేపర్తి వద్ద ఉన్న 12 వ స్పెషల్ పోలీస్ బెటాలియన్ లో నిర్వహించిన ఇంటర్ కాయి గేమ్స్ స్పోర్ట్స్ మీట్స్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలీసులు 24 గంటలు ప్రజలను కాపాడే వారని ,అలాంటి పోలీసు ఉద్యోగులకు, పోలీస్ శాఖకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. 12వ బెటాలియన్ లో సి సి రహదారుల నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు.అలాగే 12వ బెటాలియన్ లోని పోలీసులకు సంబంధించి పెండింగ్లో ఉన్న డిఎ, సరెండర్ వంటివి మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. 12వ బెటాలియన్ కు సమీపంలో ఉన్న దేవాదాయ శాఖకు చెందిన 3 ఎకరాల స్థలంలో 25 కోట్ల రూపాయలతో పర్యటకశాఖ ద్వారా హరిత హొటల్ ను నిర్మించనున్నామని, 12 వ బెటాలియన్ ఉద్యోగులు చిన్న చిన్న ఫంక్షన్లు, వివాహాల వంటివి అందులో చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాక ఇటువైపున మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఉందని ,2004లో ఏర్పాటు చేసిన యూనివర్సిటీకి నెల రోజుల్లో కొత్త వైస్ ఛాన్స్ లర్ తో పాటు, ఎగ్జిక్యూటివ్ కమిటీ రానున్నదని, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కి బడ్జెట్ ను, మౌలిక సదుపాయాలను కల్పించి పటిష్టం చేస్తామన్నారు . జిల్లాలోని అన్ని చెరువులు నింపి బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టును పూర్తి చేస్తానని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా గడచిన 3 రోజులుగా బెటాలియన్ లో నిర్వహించిన కబడ్డీ, క్రికెట్ ,వాలీబాల్ అథ్లెటిక్ పోటీలలో గెలుపొందిన వారికి మంత్రి జ్ఞాపికలను అందజేశారు. 12వ బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాస్ ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి ,మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య,12 వ బెటాలియన్ పోలీస్ అధికారులు, డిఎస్పి శివరామిరెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ కు హాజరయ్యారు

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ



సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :

సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీకగా తెలంగాణ లో బతుకమ్మ పండుగ నిలుస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ముఖ్య అతిధిగా సతీమణి తో కలిసి జిల్లా కలెక్టర్ గౌరవమ్మ కి పూజలు నిర్వహించి, బతుకమ్మ సంబరాలు ప్రారంభించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు,సిబ్బందికి ముందుగా బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా ప్రజలు, సిబ్బంది ఎప్పుడు ఆడుతూ, పాడుతూ సంతోషంగాఉండాలన్నారు.బతుకమ్మ పండుగ మహిళలకి ప్రత్యేకమని ప్రకృతి లో లభించే పూలను సేకరించి అందంగా బతుకమ్మ పేర్చి పూజిస్తారని, చిన్న పెద్దలందరు తొమ్మిది రోజులు పాటు పాటలు పాడుకుంటూ బతుకమ్మ ఆడుకుంటారన్నారు.అదనపు కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ నేడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని సిబ్బందితో బతుకమ్మ ఆడటం చాలా సంతోషంగా ఉందని అదనపు కలెక్టర్ అన్నారు.తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారులు పాడే పాటలకి మహిళా సిబ్బంది బతుకమ్మ సంబరాలు అంబారాన్ని అంటేలాగా ఆడినారు. ఈ కార్యక్రమం లో పవర్ గ్రిడ్ సి యం డి అరుణ్ కుమార్,డి ఆర్ డి ఓ పిడి వి వి అప్పారావు,డి డబ్ల్యూ ఓ నరసింహారావు,డి టి డి ఓ శంకర్,డి ఎస్ సి వెల్ఫేర్ అధికారి లత, బిసి వెల్ఫేర్ అధికారి అనసూర్య,డి సి ఓ పద్మ,పరిపాలనధికారి సుదర్శన్ రెడ్డి, సూపరిటీడెంట్ పద్మారావు,టి యన్ జి ఓ కార్యదర్శిశ్యామ్,ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

- అన్నీ దానాల కన్న అన్నదానం మీన్న
- దుర్గామాత సన్నిధిలో అన్నదాన కార్యక్రమం
- దాతలుగా నిలిచిన జక్కిలి పరమేష్ యాదవ్ - కవిత, ముప్పిడి రవి -ప్రత్యుష కుటుంబ సభ్యులు



నల్గొండ అక్షిత ప్రతినిధి

నార్కట్ పల్లి మండలం ఔరవాణి గ్రామంలో దుర్గాదేవి ఉత్సవ కమిటీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుదవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన దాతలుగా జక్కిలి పరమేష్ యాదవ్ - కవిత, ముప్పిడి రవి -ప్రత్యుష మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిగా నార్కెట్ పల్లి మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి బత్తుల ఉషయ్య మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అని, ఎన్ని దానాలు చేసినా రాజీ పుణ్యం అన్నదానం చేయడం వల్ల లభిస్తుందని, ఎన్ని రకాల అవసరాలు తీర్చిన కానీ ఆకలితో ఉన్న వారి కడుపునిండా భోజనం పెట్టిన మంచిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలం రవీందర్ రెడ్డి,నీరుడు రాంరెడ్డి, కల్లూరి బాలరాజు, జక్కలి పరమేష్, డాక్టర్ రవి ముప్పిడి, నకిరేకంటి సతీష్, శివరాత్రి వెంకటేష్,ఎక్కురి బుచ్చయ్య,బొంతల పాండు, ముప్పిడి శంకర్, దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు,దుర్గా మాత స్వాములు భక్తులు గ్రామ ప్రజలు తదితరులు



# టీబీ నిర్మూలన దిశగా వైద్య శిబిరాలు - డాక్టర్ తరుణ్




నాంపల్లి, అక్షిత న్యూస్:

మండల పరిధిలోని లక్ష్మణాపురం ప్రాజెక్టు ఏరియాలో ప్రాథమిక వైద్య కేంద్రం నాంపల్లి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా 125 పైగా రోగులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా నాంపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ ప్రాజెక్టు ఏరియాలో టీబీ కేసులు వచ్చే అవకాశం ఉందని, వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల వైద్యాధికారులు డాక్టర్ ఇజరాత్,డాక్టర్ తరుణ్, ఎంఎల్ హెచ్పి కళ్యాణి, సూపర్వైజర్ సిబ్బంది,వైద్య సిబ్బంది హెల్త్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


# ఖమ్మం సమీకృత గురుకులాల నిర్మాణ స్థలం పరిశీలించిన మంత్రి తుమ్మల

ఖమ్మం /అక్షిత బ్యూరో :
అక్టోబర్ 11న సమీకృత గురుకులాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్న దృష్ట్యా ఖమ్మం నియోజకవర్గ రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాన్ని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పరిశీలించి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

కొడంగల్‌లో ఫార్మసిటీ వద్దు



వార్త 5లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

తెలంగాణ దిక్సూచి

గురువారం, 10 అక్టోబర్ 2024 పేజీలు : 8

## విద్యా వ్యవస్థ పటిష్ఠం ...

# కొలువుల పండుగ దసరా




ఎమ్మెల్యే బిఎల్ఆర్

వార్త 2లో



## దసరా ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన కమిటీ

వార్త 8లో



## బతుకమ్మ పండుగ సందర్బంగా సౌండ్ బాక్స్‌లు అందజేసిన...! తేలు అంజయ్య...!!

వార్త 8లో

## మియాపూర్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన దుర్గామాత దర్శనం ప్రత్యేక పూజలు .

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

మియాపూర్ యూత్ అసోసియేషన్ వారి ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మ వారి ఆశీర్వాదం తీసుకున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో వీరమల్ల వీరేందర్ గౌడ్, సంజీవ్ రెడ్డి, మియాపూర్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొనారు.



## అంకురలో అధునాతన

# వైద్య సౌకర్యాలు

-నూతన అంకుర హాస్పటల్ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి

-ప్రపంచస్థాయి ప్రమాణాలతో ప్రజల ముందుకు

-ఖమ్మం గుమ్మం లో వెలసిన అంకుర నూతన హాస్పిటల్

-మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణప్రసాద్

వార్త 8లో






## హిందూ ఐక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూచిపూడి భరతనాట్య ప్రదర్శన

వార్త 8లో

# 3 రోజుల్లోనే డబ్బు జమ



## రైతులకు ఇబ్బంది కల్గించొద్దు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రైతులకు ఇబ్బందులు కలగకుండా 3 రోజుల్లోనే వారి బ్యాంకు అకౌంట్లో ధాన్యం అమ్మిన డబ్బులు జమ చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్రంలోనే మొదటి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో గత సీజన్లో సైతం దాన్యం కొన్న 3 రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేయడం జరిగిందని గుర్తు చేశారు. వానకాలం ధాన్యానికి సంబంధించి రైతులకు ఏవైనా ఇబ్బందులు ఏర్పడిన లేదా చెల్లింపులు ఆలస్యమైన జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రత్యేకించి సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ సైతం ఇస్తున్నదని ,గ్రేడ్ -ఏ ధాన్యానికి క్వింటాలుకు 2320 /- రూపాయల మద్దతు ధర , సాధారణ రకానికి 2320/- రూపాయలు ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించిందని,రాష్ట్రంలో 53% సన్నాలు పండుతున్నాయని, ధనవంతులతో పాటు, పేదలు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో వచ్చే జనవరి నుండి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినందున సన్నాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మిల్లర్లు సన్న బియ్యంతో పాటు, దొడ్డు రకానికి సైతం ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా దొడ్డు ధాన్యాన్ని తీసుకోవాలని అన్నారు. తెలంగాణలో సన్నధాన్యానికి 500 /-రూపాయల బోనస్ ప్రకటించినందున పక్క రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా అధికారులు ముందు జాగ్రత్త తీసుకోవాలని అన్నారు.తమ ప్రభుత్వం



రైతు పక్షపాతి ప్రభుత్వం అని, ఒకేసారి రాష్ట్రంలోని 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రుణాలు రుణమాఫీ చేయడం జరిగిందని రెండు లక్షల కన్నా ఎక్కువ ఉన్న వారి రుణాలను వారం పది రోజుల్లో రుణమాఫీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.దీంతోపాటు పేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వనున్నామని, 500 రూపాయలకే ఎల్పీజీ కనెక్షన్ ఇస్తున్నామని తెలిపారు. ఎస్ ఎల్ బి సి ఇంజన్ పాడైతే అమెరికా నుండి దానికి సంబంధించిన విడిభాగాన్ని తెప్పించడం జరిగిందని, డిసెంబర్లో పనులు మొదలుపెట్టి రెండేళ్లలో సొరంగం పనులు పూర్తి చేస్తామన్నారు.అన్ని కులాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని 200 కోట్లు రూపాయలతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ లను కట్టిస్తున్నామని, మొదటి విడతన 20 నియోజకవర్గాలలో ఈనెల 11న పనులు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా జిల్లాలోని అన్ని చెరువులకు సాగునీటి అందించడంలో భాగంగా 12 మిషన్లను ఏర్పాటు చేసి తన సొంత నిధులు 80 లక్షల ఖర్చుతో డిస్ట్రిబ్యూటరీలలో పూడికతీత, చెట్ల తొలగింపును చేపట్టడం జరిగిందని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లో 70000 ఉద్యోగాలు ఇచ్చామని, బుధవారం 11,000 మంది డిఎస్సి ద్వారా ఎంపికైన టీచర్లకు నియామక పత్రాలు అందజేస్తున్నట్లు. చెప్పారు. బ్రాహ్మణ వెల్లేముల ద్వారా డిసెంబర్లో చెరువులు నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామని,ఇందుకు 25 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలోని యంత్రాంగం 15 రోజులు కష్టపడి పనిచేసి దాన్యాన్ని కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని చెప్పారు.అధనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వాన కాలంలో జిల్లాలో 7 లక్షల 50000 మెట్రిక్ టన్నుల ధాన్యం రానుందని అంచన వేసినట్టు తెలిపారు. ఇందుకు గాను 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రైతులు నాణ్యత ప్రమాణాలకు తగ్గకుండా ధాన్యాన్ని తీసుకురావాలని, తేమ 17% మించకుండా చూడాలన్నారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా నియంత్రించడంలో భాగంగా వాడపల్లి, నాగార్జునసాగర్ లో చెక్ పోస్టు ఏర్పాటు చేశామని, సన్నధాన్యం, దొడ్డు ధాన్యానికి వేరువేరుగా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రైతులు ధాన్యం అమ్మిన డబ్బులు వెంటనే పొందేందుకు కొనుగోలు కేంద్రం వద్దనే పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీ తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమానికి సింగిల్ విండో అధ్యక్షులు నాగరత్నం రాజు అధ్యక్షత వహించగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడారు. జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ , తిప్పర్తి, నల్గొండ మాజీ జెడ్పిటిసిలు రామిరెడ్డి,లక్ష్మయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరయ్యారు.



# విద్యా వ్యవస్థ పటిష్ఠం .కొలువుల పండుగ దసరా..ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ డివిజన్ పరిధిలో డిఎస్సి -2024 ద్వారా నియామకం కాబడిన 144 మంది నూతన ఉపాధ్యాయులకు లాల్ బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిచే నియామకపత్రాల ప్రధాన కార్యక్రమానికి వెళుతున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించారు. బుధవారం స్థానిక ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియం నుండి బయలుదేరిన బస్సులకు జెండా ఊపిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతుందని అన్నారు. నియామకం కాబడిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విద్యారంగానికి ప్రథమ ప్రాధాన్యత అందిస్తున్నామని, వృత్తి నిబద్ధతతో విధులు నిర్వర్తించి నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, మిర్యాలగూడ, దామరచర్ల, మండల విద్యాధికారులు బాలు, బాలాజీనాయక్, వెంకన్న, ఆర్ రవి , కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# జీకే కోల్డ్ ప్రెస్సెడ్ ఆయిల్ ఎక్సపెల్లర్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "జీకే కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ ఎక్సపెల్లర్ షాప్ ను ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గానుగ నూనెలు తయారీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ..కష్టమర్లకు స్వచ్ఛమైన గానుగ నూనెలను అందించాలని సూచించారు. స్వయం ఉపాధి మార్గం ఎంచుకున్నందుకు షాప్ నిర్వాహకులు కవిత గోపాల కృష్ణ లను అభినందించారు. స్థానిక ప్రజలు గానుగ నూనెలు షాప్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, యాదగిరి, బుచ్చయ్య, రాంచందర్, గోవింద్ చారీ, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, నటరాజ్, రాంచందర్ మరియు నిర్వాహకుల కుటుంబ సభ్యులు సూరజ్, శ్రీలేఖ, రిగ్ధశ్రీ, శ్రీ తీర్థ, ప్రాధ్యుమన్, మంజుల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ల అభివృద్ధి లో భాగంగా రూ.5 కోట్ల 10 లక్షల 15 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం ,లింక్ రోడ్డు నిర్మాణం మరియు బాక్స్ కల్వర్ట్ నిర్మాణము పనులకు, కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బి బ్లాక్ మరియు సఫారీ నగర్ కాలనీలలో రూ.1 కోటి 27 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్, లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పి. ఏ. సి చైర్మన్ ఆరెక పూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 5 కోట్ల 10 లక్ష 15 వేల రూపాయల తో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగి%శీ%దని, కాలనీల వాసులకు ఉపశమనం లభించిందని అన్నారు. మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని, సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలిపారు. కొండాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని పేర్కొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాల పంపిణీ



**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో ఈడం స్వరూప స్మారక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈడెం శ్రీనివాస్- రాధా దంపతులు విజయదశమి సందర్భంగా గ్రామ పంచాయతీ మరియు పారిశుద్ధ సిబ్బందికి నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీవో రవుఫ్ అలీ పాల్గొని ఈడెం శ్రీనివాస్ తన యొక్క సేవా సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీ సిబ్బందికి పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ చేయడం అభినందనీయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆర్ మోహన్, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రవ్వ అనసూర్య, గంజి రంగయ్య, అంకం పాండు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గరిడేపల్లి లో మరోసారి దొంగల హల్ చల్

## ఎలక్ట్రికల్ షాప్ మరియు కిరాణా షాపులో దొంగతనాలు

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి రెండు దుకాణాలలో దొంగలు పడ్డారు. పూర్తి వివరాల్లోకి వెళితే గరిడేపల్లి పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో శ్రీ వెంకటేశ్వర ఐరన్ అండ్ ఎలక్ట్రికల్ షాప్, రశ్మిత కిరాణం షాప్ లో మంగళవారం రాత్రి దొంగలు పడినారు. దుకాణాల వెనుక భాగంలో వరి పొలాలలో నుండి వచ్చి సుమారు 8 నుండి 10 అడుగుల ఎత్తులో ఉన్న కూడా పైనుండి దూకి, రెండు దుకాణాలకు వెనుక భాగంలో ఉన్న తాళాలను పగలగొట్టి, లోపలికి చొరబడినారు. ఈ దొంగతనంలో శ్రీ వెంకటేశ్వర ఐరన్ షాప్ లో కౌంటర్లో ఉన్న 5వేల రూపాయలు మరియు పక్కనే ఉన్న రశ్మిత కిరాణం షాపులో సరుగులో ఉన్న 10వేల రూపాయలు, రెండు కాటన్ల ఫామోలిన్ ఆయిల్ పాకెట్లు, ఒక కాటన్ ఫ్రీడమ్ సన్ ఫ్లవర్ ఆయిల్ అపహరించుకుపోయినట్లు దుకాణాల యజమానులు తెలిపినారు. వరుస చోరీల సంఘటనల వలన మండల కేంద్రంలోని ప్రజలు వ్యాపారస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇలాంటి సంఘటనలు మరొకసారి పునరావృతం కాకుండా పోలీసు వారు పెట్రోలింగ్ పెంచాలని అదేవిధంగా ప్రధాన కూడళ్లలో మరియు రహదారులలో ఉన్న నిఘా నేత్రాలు (సీసీ కెమెరా) పనిచేసే విధంగా చూడాలని వాటి పనితీరును అప్పుడప్పుడు పరీక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# నేరస్తునికి రెండేళ్ల జైలుశిక్ష- న్యాయమూర్తి శ్రీరాం

**కొడంగల్, అక్షిత ప్రతినిధి:**

గత ఏడేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం ఘటనలో కోర్టు లో విచారణ జరుగుతున్న నేరస్తునికి రెండేళ్ల జైలు శిక్ష విధించినట్లు కొడంగల్ సముదాయ కోర్టు న్యాయమూర్తి శ్రీరాం మంగళవారం తీర్పు వెల్లడించినట్లు కొడంగల్ ఎస్సై జివి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని పర్సాపూర్ గ్రామం నుంచి తాండూరులో తమ బంధువులను చూడడానికి వెళ్తున్న వాహనం నంబర్ఎపి28,ఎసి 8388,గల వాహనం లో ప్రయాణిస్తున్న సందర్భంలో డ్రైవర్ సంతోష్ అజాగ్రత్త కారణంగా పట్టణ సమీపంలో గల రామాలయం దగ్గర ఆగి ఉన్న చొప్ప బండిని ఢీకొనడంతో వాహనంలో ఉన్న మోహన్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునిభార్య సందుల సరోజ డ్రైవర్ సంతోష్ పై కేసు చేయగా, క్రైం నెం.337,338,304 %ూ,ఞూజ% కింద అప్పటి పోలీసులు కేసు నమోదు చేయగా ఏడేళ్లుగా విచారణ కొనసాగుతుండగా మంగళవారం వెలువడిన తీర్పులో నేరస్తునికి రెండేళ్ల జైలు శిక్ష విధించడమైనదని,వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించినట్లైతే ఎంతటివారైనా శిక్ష తప్పదని ఎస్సై జివి సత్యనారాయణ అన్నారు.

# వీర నారీమణుల బహుజన బతుకమ్మ సంబురాలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయం అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి బతుకమ్మ ఉత్సవాలు వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని బీ కే బజారు లో బహుజన బతుకమ్మ సంబురాలను బుధవారం రోజు కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహిచిన్నారు సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా తెలిపారు.ప్రతి సంవత్సరం దసరా ముంగిట నిర్వహించే ఈ బతుకమ్మ సంబరాలు ప్రత్యేకంగా తెలంగాణ మహిళల కే సొంతమని మహిళల హక్కుల సాధనకు సాధికారతకు తమ జీవితాన్ని అంకితం చేసిన వీరనారీమణులను స్మరిస్తూ బహుజన బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో బహుజన బతుకమ్మ సంబరాలను చేసినారు ఈ కార్యక్రమంలో భద్రు నాయక్ డాక్టర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : రవీందర్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని వాంకుడోత్ తండా లో ఎస్ డిఎఫ్ గ్రాంట్ నిధులతో మంజురైనా సీసీ రోడ్ల నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరై బుధవారం నాడు ప్రారంభించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మందపురి మహేందర్,ఊళ్ళే%శీ%గుల నర్సయ్య,చిర్రా మల్లయ్య, భాస్కర్,గాడిపెల్లి పెంటయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవేందర్, ఎల్లయ్య,అశోక్ సంతోష్,రమేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి లో రూ1 కోటి 87 లక్షల 90 తొంభై వేల రూపాయల పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రూ 1 కోటి 87 లక్షల 90 తొంభై వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు బుధ వారంరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడిగాంధీ ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంఖుస్థాపనలు చేశారు.మొదటగా రాయదుర్గం లోగల దర్గా నుండి పంచవటి కాలనీ నాలపై లో రూ.39.00 లక్షలతో బాక్స్ కల్వర్ట్ నిర్మాణం,గౌలిదొడ్డి,కేశవ నగర్ కాలనీ లో రూ.49.55 లక్షలతో సీసీ రోడ్లు,గోపనపల్లి వికర్ సెక్షన్ కాలనీ లో రూ.49.60 లక్షలతో లక్షలతో సీసీ రోడ్లు, గోపనపల్లి లో గల అవంతిక గోదావరి అపార్ట్మెంట్స్ లో రూ 49.75 లక్షలతో సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ లను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ కాలనీలను అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి చెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు , మహిళ నాయకులు ,మహిళ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, జి.హెచ్ఎం.సి అధికారులు, అభిమానులు,కాలనీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలి.. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

సేవా దృక్పథం పనిచేసి మంచి పేరు గడించాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోలిదొడ్డి మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'రాహుల్ ఫార్మసీ మరియు పాలీ క్లినిక్ ను బుధవారం రోజు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంగా హాస్పిటల్స్ పనిచేయాలని అన్నారు. సేవా దృక్పథంతో మంచి వైద్యాన్ని అందుబాటు ధరలో అందిస్తూ పేరు గడించాలన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా అధునాతన హంగులతో ఈ రాహుల్ ఫార్మసీ మరియు పాలీ క్లినిక్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రాహుల్, నీలిమ, విద్య యాదవ్, నితిన్ యాదవ్, రాజేంద్ర, గోపాల కృష్ణ , మల్లికార్జున, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కాలనీ వాసులు,స్థానిక నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు



## మరిపెడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్

మరిపెడ అక్షిత ప్రతినిధి:-

బుధవారం మరిపెడ పోలీస్ స్టేషన్ నుజిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పోలీసు స్టేషన్ రికార్డులను, పరిసరాలను తనిఖీ చేశారు. 5%ం% ఇంప్లిమెంటేషన్ విధానాన్ని పరిశీలించారు. యస్.హెచ్.ఒ, సిబ్బందితో మాట్లాడుతూ...పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి సస్పెక్ట్, హిస్టరీ షీటర్ ల కదలికలను చెక్ చేయాలని, యాక్టివ్ గా ఉన్నటువంటి వారందరూ ఎలాంటి కార్యకలాపాలు చేస్తున్నారో చెక్ చేయాలన్నారు. అలవాటుపడిన నేరస్తుల షీట్ ఓపెనింగ్ కోసం ప్రపోజల్స్ పంపాలని ఎస్.హెచ్.ఓ కు సూచించారు. దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న ఎన్.బి.డబ్ల్యు లు త్వరగా ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చూడాలని సూచించారు.సిబ్బంది ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించాలని సూచించారు.తరచూ జరుగుతున్న సైబర్ నేరాల గురించి ఆయా గ్రామాలలో కాలనీలలో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా ప్రజను ఉద్యేశించి సైబర్ నేరాలకు గురి అవుతున్నవారిలో అధికంగా విద్యావంతులే ఉన్నారని అని అన్నారు. అత్యాశకు పోయి అనవసర లింక్ లు ఓపెన్ చేయకూడదని, ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలను దూరంగా ఉండాలని సూచించారు.



# అంగన్వాడీ టీచర్ అనూష మృతిపై వీడిన చిక్కుముడి

### కట్టుకున్నవాడేకాలాయా ముడు

### వివరాలు వెల్లడించిన డి ఎస్ పి రాజశేఖర్ రాజు

వేములపల్లి,అక్షితన్యూస్:

మూడుముళ్ల బంధంతో ఏడడుగులు నడిచి జీవితాతాంతం కలిసి ఉంటా నని అగ్నిసాక్షిగా చేసిన ప్రమాణం పరిహాసమైంది. కట్టుకున్న వాడే కాలాయముడై కట్టుకున్న భార్యను కాడతేర్చి కాలువలో పడి మృతి చెందిందని నమ్మబాలికెందుకు యత్నించాడు. పోలీసులు తీగ లాగడంతో డొంకకదిలి చేసిన తప్పునుఒప్పుకొని జైలుపాల య్యాడు. మండలంలో సంచలనం రేపిన అంగన్వాడీ టీచర్ అనూష మృతి కేసును చేధించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు మిర్యాలగూడ డి ఎస్ పి తెలిపారు. వేములపల్లిమ ండలం రావువారిగూడెం గ్రామానికిచెందిన పేరబోయిన సైదులు తో మిర్యాలగూడ కు చెందిన అనూషతో16ఏళ్లక్రితంకులాంతరవివాహంజరిగింది.అనూషస్వగ్రావ ంతోపాటుకామేపల్లిలోఅంగన్వాడీటీచర్గా,అదనపుబాధ్యతలునిర్వర్తిస ్తుంది.విధినిర్వహణలోభాగంగాఈనెల5నవిధులుముగించుకొనిభర్తత ోపాటుస్వగ్రామానికివస్తుండగా,ఇరువురినడుమఘర్షణజరగడంతో,ద ాన్నిఅదునుగాతీసుకున్న ఆమెభర్తకట్టుకున్న వాడేకాలయాముడై భార్యనురావులపెంట గ్రామ సమీపంలోని నాగా ర్జునసాగర్ఎడమ కాలువలోనెట్టివేసిప్రమాదవశాత్తుద్విచక్రవాహనంఅదుపుతప్పికాలువ లోపడిపోయితనకుఈతరావడంతోబయటికిరాగాఅనూషకాలువలోక ొట్టుకుపోయినట్టుగాఅందరినినమ్మించాడు. అనూష తల్లిదండ్రులుఅల్లుడి ప్రవర్తన పై అనుమానంతోనిందితుడు సైదులు పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాగ వేములపల్లి పోలీసులు కేసునమోదుచేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాలమేరకుకేసును చెదించేందుకు మిర్యాలగూడ డిఎస్ పి రాజ శేఖర్ రాజు రూరల్ సర్కిల్ ఇన్సి పెక్టర్ వీరబాబు నేత్రుత్వంలో వేము లపల్లి, మాడ్గులపల్లి ఎస్ఐ లు దేగా వెంకటేశ్వర్లు, కృష్ణయ్య లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశా రు.అనూషమృతదేహం ఆచూకీ లభించకపోవడం తో గాలింపు చర్యలు చేపట్టాగా మంగళ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామచిన్నచెరువులోశవాన్నికనుగొన్నారు.పోలీసులు పలు కోణాల



నుంచి విచారణ చేపట్టగా ఒకదానికిమరోకటిపొంతనలేనిసమాధానంఇవ్వడంతోపోలీసులుతవ ్దైనారీతిలోవిచారించడంతో తనభార్యనుతానేకాలువలోపడేసినట్టునిందితుడుపోలీసులముందునే రాన్నిఒప్పుకున్నాడు.నిందితుడిని బుధవారం మీడియా ముందు ప్రవేశ పెట్టి అనంతరం కోర్టు ముందు హాజరు పరిచినట్లు డి ఎస్ పి తెలిపారు..మృతురాలు అనూష కు ఒక పాప,బాబుఉన్నారు.అంగన్వాడీటీచర్అనూషహత్యకేసునుసకాలంలో చెందించిన పోలీసులను డిఎస్ పి అభినందించారు.

# కొడంగల్‌లో ఫార్మసిటీ వద్దు



## అక్రమ అరెస్టులతో మమ్మల్ని ఆపలేరు

## ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

## మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

## మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్

## కొత్తకోట పోలీస్ స్టేషన్ కు తరలింపు

## మాజీ మంత్రి కేటీఆర్ తో కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా

## అప్పుడు ఎలా అవుతారో చూస్తాం...

## కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

**కొడంగల్,అక్షిత ప్రతినిధి:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో దుద్యాల్ మండలం పక్కింపేట్ రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయం నుంచి యుద్దాల మండల తాసిల్దారి కార్యాలయం వరకు మహా పాదయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇట్టి పాదయాత్రకు హైదరాబాదు నుంచి వస్తున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి లను బొమ్మరిస్పేట్ మండలం దుంకుమెట్ల దగ్గర అరెస్ట్ చేసి కొత్తకోట పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. అరెస్టు చేసిన విషయం తెలిసి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు పోలిపల్లి ఎల్లమ్మ దేవాలయం నుంచి పాదయాత్రగా వస్తున్న వారిని పోలీసులు అడ్డుకోవడంతో హకీంపేట్ చౌరస్తా లో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కు భూ బాధితులతో కలిసి బిఆర్ఎస్ నాయకులు మెమోరడం అందజేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై బి ఆర్ ఎస్ నేతలు మండిపడ్డారు ఫార్మసిటీ నిర్మాణ లకు వ్యతిరేకంగా చేపట్టిన పాదయాత్రను పోలీసులు భంగం చేశారు. రైతుల కోసం పాదయాత్ర చేస్తామని మేము ముందే పోలీసులకు చెప్పాము. ప్రశాంతమైన వాతావరణంలో పాదయాత్ర చేసుకోమని వాళ్లు పర్మిషన్ ఇచ్చారు. కొడంగల్ లో పాదయాత్రకు పెద్ద ఎత్తున ప్రజలు రైతులు తరలి రావడం చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడ్డాడు... దాంతో మమ్మల్ని అక్రమంగా అరెస్టు చేసి వనపర్తి జిల్లా కొత్తకోట పోలీస్ స్టేషన్ కి తరలించారు ముఖ్యమంత్రిని ఒకటే ప్రశ్నిస్తున్న నియోజకవర్గం పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రంలో ఇలా ఉందో అర్థం చేసుకో హైదరాబాదులో ఫార్మసిటీ కోసం మహేశ్వరంలో 14 వేల ఎకరాలు సిద్ధంగా ఉంది. హైదరాబాదును వదిలేసి కొడంగల్ లో పచ్చని పంటలు పండే మూడువేల ఎకరాలు ఫార్మాసిటీ కోసం ఎందుకు ఈ ఎంపిక చేశారు మహేశ్వరం లో ఉన్న వేల ఎకరాలలోరియల్ ఎస్టేట్ కోసం ప్లాన్ చేశారా.. ఫార్మా కంపెనీలు కాకుండా కొడంగల్ కు మంచి కంపెనీలు తీసుకురావాలని రైతుల రైతుల పొట్ట కొట్టొద్దు యువతకు ఉపాధినిచ్చే ఐటి కంపెనీలను తీసుకొస్తే దానికి మేము వ్యతిరేకం కాదు... కాబట్టి వెంటనే ఫార్మా కంపెనీని భూముల విషయంపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి చివరి వరకు కోడంగల్ రైతుల పక్షాన నిలబడి పోరాడుతామని చెప్పారు.





# మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### -అక్టోబర్ 11న ఖమ్మం పాలేరు మధిర నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

అక్టోబర్ 11న ఖమ్మం జిల్లాలో జరిగే ఉపముఖ్యమంత్రి మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల సముదాయాలు నిర్మించే స్థలాలను పరిశీలించారు. పాలేరు నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పోన్నెకల్లు వద్ద ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాలను కలెక్టర్ పరిశీలించి మంత్రుల పర్యటనకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇందులో భాగంగా తొలి విడతలో జిల్లాలోని ఖమ్మం పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పోన్నెకల్లు వద్ద ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద మధిర నియోజకవర్గం సంబంధించి బోనకల్ మండలం లక్ష్మీపురంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాలు నిర్మిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 11న ఖమ్మం జిల్లాలో



మంజూరైన సమీకృత గురుకులాలకు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖల మంత్రితుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు హాజరై శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 11న ఉదయం 9 గంటలకు పాలేరు నియోజకవర్గం 11 గంటలకు మధిర నియోజకవర్గం మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం నియోజకవర్గంలో శంకుస్థాపన చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సభా స్థలం సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక పైలాన్ ఫోటో వీడియోలతో అవగాహన ప్రదర్శన కోసం ఎల్ఈడీ ప్యానెల్ ఏర్పాటు త్రాగునీరు సౌకర్యం విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వసతుల కల్పన వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు వున్నారు.

# కోర్ట్ కేసులన్నీ త్వరితగతిన ముగించాలి...

## ధరణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి...





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

కోర్ట్ కేసులన్నీ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ బచ్చన్నపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఆవరణను పరిశీలిస్తూ కార్యాలయాన్ని ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం కోర్ట్ పరిధిలోని వివిధ కేసులను, ధరణి స్లాట్ బుకింగ్ ల వివరాలను అడిగితెలుసుకున్నారు. కోర్ట్ కేసులను పరిశీలిస్తూలోకాయుక్త, భూ సంబంధిత కేసుల వివరాలను, భూ సర్వేలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న కేసులపై కలెక్టర్ ఒక్కొక్క కేసును క్షుణ్ణంగా పరిశీలిస్తూ పలు సూచనలు, సలహాలు ఇస్తూ త్వరితగతిన ముగించాలన్నారు. ధరణి స్లాట్ లను పెండింగ్ లో ఉంచరాదని, వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అనంతరం జనగామ మండలం ఓబుల కేశవాపూర్ గ్రామం లోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. హాస్పిటల్ నిర్వహణ తీరును పరిశీలించారు. సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది పేషంట్లకు అందుబాటులో ఉండాలన్నారు. పేషంట్లు ఎక్కువగా ఏయే ప్రాంతాలనుండి వస్తున్నారని అడిగారు. ఈ గ్రామంలో ఉన్నవారే ఎక్కువగా వైద్య సేవలు పొందుతున్నారని, పెంబర్తి, పెద్దపాడు, సిద్దంకి గ్రామాల నుండి కూడా పేషంట్లు వస్తుంటారని వైద్య సిబ్బంది కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఓ.పి. రిజిస్టర్ ను పరిశీలిస్తూ ... ఓ.పి. పెంచాలన్నారు. పేషంట్ల వివరాలు పరిశీలిస్తూ పేషంట్ల పేర్లను, సెల్ నెంబర్ వంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అనంతరం జనగామ ఆర్డీఓ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. కోర్ట్ కేసులపై సమీక్షిస్తూకోర్ట్ పరిధిలోని లోకాయుక్త, భూసమస్యలు, భూ సర్వేలపై ఉన్న అన్ని కోర్ట్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కొమరయ్య, తహశీల్దార్ మహిపాల్ రెడ్డి, ఉప తహశీల్దార్ ఫణి కిషోర్, రెవెన్యూ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వికారాబాద్ పట్టణంలో పేకాట రాయుళ్లను పట్టుకున్న వికారాబాద్ ఎస్సై సత్యనారాయణ రాజు



**వికారాబాద్: అక్షిత బ్యూరో**

పేకాట ఆడుతున్నారు అనే నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలంపల్లిలో ఒక ఇంటి పైన రైడ్ చేసి పేకాట ఆడుతున్న (07) సభ్యులను పట్టుకొని వారి నుండి 8,180/- రూపాయలు, స్వాధీనం చేసుకొని వారిపైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.

# దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న.ఏక్నాథ్ దున్గే



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి :**

పటాన్ చెరువు నియోజకవర్గం చిట్కుల్ విలేజ్ లో బుధవారం శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండప నిర్వాహకుల ఆహ్వానం మేరకు గొందళి సమాజ్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏక్నాథ్ దున్గే ముఖ్య అతిథిగా వెళ్లి అమ్మవారి మండపం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏక్నాథ్ దున్గే మాట్లాడుతూ అంబా భవాని ఆశీస్సులు ఎల్లకాలం అందరి మీద ఉండాలని అందరు ఆయురారోగ్య ఐశ్వర్యాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్ ప, ప్రభాకర్ కాలే, జి.దత్తు,డి.తిలక్ జి.సందీప్ గొందళి సమాజ్ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు

# విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గూడెల్లి యాకయ్య కుమారుడు గూడెల్లి రాజేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు బుధవారం నాడు ఏర్పర్చిన రాజేష్ స్మారక విగ్రహా ఆవిష్కరణలో స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రాయపర్తి మండలం, బురహాన్ పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ గత కొద్ది కాలం క్రితం మరణించగా కుటుంబ సభ్యులు ఏర్పర్చిన స్మారక





విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు ఎల్లా రెడ్డి, బురహాన్ పల్లి తాత్కాలిక అధ్యక్షులు ఇంతల వీరారెడ్డి, మండల పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# సైబర్ నేరాలకు బలి కావద్దని కార్యక్రమం నిర్వహించడం జరిగింది

## వికారాబాద్ ఎస్సై సత్యనారాయణ రాజు

**వికారాబాద్: అక్షిత బ్యూరో**



సోషల్ మీడియా ను అదునుగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లు ఎక్కువగా ఈ మధ్య కాలంలో పదవి విరమణ పొందిన అధికారులకు టార్గెట్ గా చేసుకొని అందినంత లాగుతున్నారు. కావున వారికీ అవగాహనా కల్పించాలి అనే ఉద్దేశం తో జిల్లా సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్ వికారాబాద్ మరియు వికారాబాద్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్లో పదవి విరమణ పొందిన అధికారులకు సైబర్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. జరిగిన ఈ అవగాహన సదస్సును రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ మరియు ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి డీస్పీ ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో డీస్పీ సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు ఎలా చేపట్టాలి, ఎలాంటి నియమాలు పాటించాలి, సైబర్ నేరాలను ఎలా గుర్తించాలి, ఎలా అప్రమత్తం అవ్వాలి అని డీస్పీ రిటైర్మెంట్ అధికారులకు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్సై సత్యనారాయణ రాజు వికారాబాద్ పీస్ సిబ్బంది సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



# ట్రైబల్ సబ్-ప్లాన్ (గిరిజన ఉప-ప్రణాళిక)లో భాగంగా జీవన ఎరువుల పంపిణీ కార్యక్రమం





~ గరిడేపల్లి అక్షిత న్యూస్.

కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో, బుధవారం నాడు ట్రైబల్ సబ్-ప్లాన్ (టీ ఎస్ పి) (గిరిజన ఉప-ప్రణాళిక)లో భాగంగా ఎంపిక చేసిన గిరిజన రైతులకు జీవన ఎరువులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ సమీకృత వ్యవసాయం విధానాల పాటించడం ద్వారా గిరిజన రైతుల జీవనోపాధిని మెరుగు పడుతుంది అన్నారు. గిరిజన ఉప ప్రణాళిక కింద నిర్వహించే కార్యక్రమల గురించి రైతులకు వివరించడం జరిగింది. కే .వి.కే- గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ . కిరణ్, గిరిజన రైతులకు సేంద్రియ వ్యవసాయ విధానాలు, జీవన ఎరువులు ఉపయోగించడం వల్ల కలిగే లాభాల గురించి వివరించడం జరిగింది. తర్వాత ఈ కార్యక్రమంలో భాగంగా జీవన ఎరువులు అయిన అజోస్పరిల్లం, ఫాస్ఫో బ్యాక్టీరియా, పొటాషియం బ్యాక్టీరియా, జీవ శిలింద్రనాసులైన ట్రైకోడెర్మా, సుడోమొనాస్ లను 50 మంది రైతులకు రెండు కేజీల చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే . వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి. నరేష్, ఎ.కిరణ్, టి. మాధురి, ఎన్.సుగంధి మరియు గిరిజన రైతులు పానుగోతు రవి, గూగులోత్ సురేష్, భానోత్ శ్రీరాములు, లావూరి మంద్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు తరలి వెళ్లిన డీఎస్సీ 2024-25,అభ్యర్థులు...



జనగామ, అక్షిత ప్రతినిధి:

బుధవారం రోజు మధ్యాహ్నం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో డీఎస్సీ- 2024లో ఎంపికైన అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందచేస్తున్న నేపథ్యంలో ....జిల్లాకు సంబందించి డీఎస్సీలో ఎంపికైన 199 మంది అభ్యర్థులు నియామక పత్రాలను స్వీకరించేందుకు గాను హైదరాబాద్ వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసారు ఆ బస్సులను ఈరోజు ఉదయం జనగామ కలెక్టరేట్ వద్ద జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము జెండా ఊపి ఎంపికైన అభ్యర్థులను ఎల్బీ స్టేడియంకు తరలించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఇతర విద్యాశాఖ అధికారులు శ్రీధర్, శ్రీనివాస్, గౌసియా బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి పూజలో పాల్గొన్నఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి

దేవి నవరాతుల్లో భాగంగా బుధవారం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సుష్మా సాయి నగర్ కాలనీ నందు నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు మల్కాజిగిరి పార్లమెంట్ భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్మారెడ్డి మరియు నాయకులు గుత్తా లక్మారెడ్డి ,దీపావళి శ్రవణ్, శ్రీకాంత్, వెంకట్ రెడ్డి,మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, సునీల్ మరియు పలువురు నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం- టిఆర్ఎస్ రామన్నపేట మండల పార్టీ



యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి

కొడంగల్ నియోజకవర్గంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రజలకు హాని తలపెట్టే ఫార్మాసిటీని విరమించుకోవాలని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న పోరాటానికి మద్దతుగా బుధవారం రామన్నపేట మండలం నుండి బయలుదేరుతున్న మాజీ ప్రజా ప్రతినిధులను మండల నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్టు అయిన వారు బద్దుల రమేష్, దోమల సతీష్, ఎండి అమీర్,బత్తుల వెంకన్న, ఆవుల శ్రీధర్, బొడ్డుపల్లి రాజు,గర్దాస్ విక్రం, బుర్ర శ్రీశేలం వున్నారు.

# నాగుబండి వీరయ్య, భద్రమ్మ మేమోరియల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం





## అన్నదానాలు ఆధ్యాత్మికతకు ప్రతీకలు

## కోదాడ సిఐ రాము మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ

కోదాడ అక్షిత ప్రతినిధి

అన్నదానాలు ఆధ్యాత్మికతకు ప్రతీకలని కోదాడ పట్టణ సీఐ రాము మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని కోదండ రామ స్వామి ఆలయంలో అమ్మవారి మూల నక్షత్రం సందర్భంగా నాగుబండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్రా వెంకట నారాయణ జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని యర్రా భారతమ్మ వారి కుమారులు కుటుంబ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాగుబండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ సామాజిక సేవలుఅభినందనీయ ఎమన్నారు. కాగా ఆలయంలో కుంకుమ పూజలకు భక్తులు పోటెత్తారు. మరో ముఖ్య అతిథి మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ నేమ్మాది దేవమణి మహిళా కౌంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు యర్రా భారతమ్మ, యర్రా శ్రీనివాసరావు, జ్యోతి, యర్రా చంద్రశేఖర్,అనూష, వశిష్ట, గాయత్రి, విదిజ్ఞ చారుహాసిని,దేవాలయ ధర్మకర్తలు నాగుబండి లక్ష్మయ్య, రంగా ,పైడిమర్రి వెంకటనారాయణ ,పైడిమర్రి నారాయణరావు ,పందిరి సత్యనారాయణ, యాద సుధాకర్,పత్తి నరేందర్, కిషోర్, సత్యనారాయణ, గరిణే శ్రీధర్, రవికుమార్, బండారు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సైని సన్మానించిన జంగిటి విద్యనాథ్...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.కె హామీదును బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్ కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, అల్వాల ఎల్లయ్య, ఆముదాల మల్లారెడ్డి, ఎండి మహబూబ్, దిడ్డిగ రమేష్, చింతల కరుణాకర్, గుర్రపు బాలరాజు, గణపురం నగేష్, అరకుల శ్రీనివాస్, కొయ్యడ తదితరులు పాల్గొన్నారు.



## దసరా ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన కమిటీ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండలోని సిద్దేశ్వర పద్మాక్షి దేవాలయ ప్రాంగణంలో 12న జరుగు రావనాసురవధ కార్యక్రమానికి ఏర్పాట్లకై దసరా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను సమీక్షించినారు అధ్యక్షులు రావుల సుదర్శన్ కార్పొరేటర్ పోతుల శ్రీ మాన్ ఉపాధ్యక్షులు చీకటి ప్రకాష్ సాంబరాజు రాజ్ కుమార్ పులి రజినీకాంత్ కనుకుంట్ల రవికుమార్ ప్రధాన కార్యదర్శి పూలదండం రాజారాం పారుపల్లి రవికుమార్ చేతి రాము కమిటీ సభ్యులు పాల్గొని ఏర్పాట్లను పరిరక్షించినారు 45 ఫీట్లు రావణ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వివిధ రకములైన బాణా సంచాలతో కన్నుల పండుగగా జరిగే కార్యక్రమాన్ని నగరపుర ప్రజల తిలకించాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొంటారన్నారు.

## బతుకమ్మ పండుగ సందర్భంగా సౌండ్ బాక్స్‌లు అందజేసిన...! తేలు అంజయ్య...!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బసిరెడ్డి పల్లి గ్రామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు సౌండ్ బాక్సులు అదే గ్రామానికి చెందిన తేలు అంజయ్య అందజేశా రు. మంగళవారం గ్రామంలోని ఎస్సీ కాలనీ. పెద్దమ్మ గుడి వద్ద. గ్రామంలోని ప్రధాన కూడలిలో మూడు విలువైన సౌండ్ బాక్సులు మహిళలకు అందజేశారు. బాక్సులు అందజేసిన తేలు అంజయ్యకు గ్రామంలోని మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## హిందూ ఐక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూచిపూడి భరతనాట్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కొండాపూర్ డివిజన్ న్యూ హఫీస్ పెట్ ప్రేమనగర్ బి బ్లాక్ కన్నారావు బస్తి పోచమ్మ గుడి ఆవరణంలో దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ ఐక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూచిపూడి భరతనాట్య ప్రదర్శన వ్యవస్థాపకులు సనాతని చంద్రశేఖర్. రంగన్న. రామ్ రెడ్డి సహకారంతో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా గోల్డ్ మాన్ హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ పాల్గొని చిన్నారుల నాట్యం ప్రదర్శనలు చూసి వారి ప్రతిభా




పాటవాలనూ అభినందించడం జరిగింది.. పిల్లలకు చదువుతోపాటు స్పోర్ట్స్ కూచిపూడి భరతనాట్యాలు ఇలాంటివి తల్లిదండ్రులు నేర్పించాలని వారిలో ఉన్న కళ తృష్ణ ను గుర్తించి వారిని ప్రోత్సహించే విధంగా తల్లిదండ్రులు నడుచుకోవాలని చిన్నపిల్లల తో పాటు ప్రతి ఒక్కరు మంచి డాన్స్ కార్యక్రమాలు చేశారని కొండ విజయ్ అభినందించారు. ప్రతిభ పాటవాలు కనబర్చిన వారికి మెమొంటోలు ఇచ్చి అభినందించడం జరిగింది , ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంకురలో అధునాతన వైద్య సౌకర్యాలు

**-నూతన అంకుర హాస్పటల్ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి**

**-ప్రపంచస్థాయి ప్రమాణాలతో ప్రజల ముందుకు**

**-ఖమ్మం గుమ్మం లో వెలసిన అంకుర నూతన హాస్పిటల్**

**-మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణప్రసాద్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

అత్యుత్తమ ఆధునాతన నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందించేందుకు నూతన హంగులతో రూపు దిద్దుకున్నఆంకుర ఆసుపత్రి ప్రజల ముందుకు వచ్చిందని రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని గొరిల్లా పార్క్ సీక్వెల్ రిసార్ట్స్ సమీపంలో అధునాతన హంగులతో నూతనంగా నిర్మించిన అంకుర హాస్పటల్ ను బుధవారం రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

స్త్రీలు, పిల్లలకు సంబంధించిన అంశాల్లో అంకుర ఆసుపత్రి ప్రత్యేకమైన వైద్య చరిత్ర కలిగి ఉందని తెలిపారు. అంకురా హస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ దేశవ్యాప్తంగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటుగా మహారాష్ట్ర ఒడిస్సా రాష్ట్రాల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో 14 కేంద్రాల్లో వైద్యసేవలు అందించడం గొప్ప శుభ పరిణామం అని పేర్కొన్నారు. నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. వైద్య సేవలలో ఖమ్మం జిల్లాకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని హైదరాబాద్ తర్వాత అంతటి కీర్తిని ఖమ్మం పొందిందని వైద్య రంగంలో ఖమ్మం హెల్త్ హబ్ గా తలపిస్తుందన్నారు. వైద్య రంగంలో అంకుర హాస్పిటల్ చేస్తున్న సేవలు మరుపు రానివ్వని, దశాబ్దాల కాలంగా హాస్పటల్ యాజమాన్యం వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక సేవ ను తలపించే విధంగా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం హర్ష దాయకం అన్నారు. ఈ సందర్భంగా అంకుర హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అన్నీ బ్రాంచిల్లో మొత్తం 1800 పడకలు ఉన్నాయని, అందులో భాగంగా ఎన్నో సంవత్సరాలుగా ఖమ్మంలో విశిష్ట సేవలు అందిస్తున్న అంకుర ఆసుపత్రి రోగులకు మెరుగైన సౌకర్యాలు అందించాలన్న ఉద్దేశంతో నూతన భవనంలో 120 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సరికొత్త అత్యాధునిక సాం కేతికతతో అన్నీ వయస్సుల మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణను అందించడానికి అంకుర బృందం నిరంతరం శ్రమిస్తుందన్నారు. డిజిటల్ పద్ధతిలో అంకుర సేవలు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఖమ్మంలో 24 పడకల ఎన్ఐసీయు (నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్), 18 పడకల పీఐసీయు (పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్) ఉన్నాట్లు తెలిపారు. వాటిద్వారా అకాల నవజాత శిశువులకు అవసరమయ్యే అత్యంత క్లిష్టమైన సంరక్షణను అందించనున్నట్టు తెలిపారు. తమ ఆసుపత్రిలో నిపుణులైన శిశువైద్యులు ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్టు శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది క్లిష్టమైన సంరక్షణ సేవలు అందించేందుకు. 24 గంటలు అందుబాటులో ఉంటారన్నారు. ఖమ్మంలో కేంద్రంలో 3ఎం ఫెర్టిలిటీ సౌకర్యం ఉందన్నారు. సం తానోత్పత్తి విషయంలో ప్రపంచ సగటులను అధిగమించి అధిక విజయాల రేటును అంకుర కలిగి ఉందన్నారు. ఖమ్మంలో ఈ సదుపాయం ఉండటం అనేది ఇన్ఫెర్టిలిటీ నివారణలు కోరుకునే దంపతులకు ఒక వరంలా మారనుందన్నారు. ఖమ్మంలో ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా చైల్డ్-ఫ్రెండ్లీ, మహిళలు, గర్భిణీ స్త్రీలకు ప్రశాం తమైన వాతావరణంలో వైద్య సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. గర్భిణీ స్త్రీలు విలాసవంతమైన సౌకర్యవంతమైన సూట్లు, ఆధునాతన పిండం ఔషధ సంరక్షణ అధిక-నాణ్యత గల ప్రినేటల్ పెరినాటల్ కేర్ సౌకర్యాలు అందించనున్నట్లు తెలిపారు. చైల్డ్ బర్తింగ్ క్లాసెస్ గర్భిణీ స్త్రీలకు యోగా, ఆహారం బ్రెస్ట్ ఫీడింగ్ వంటి ప్రత్యేక సౌకర్యాలు తమ ఆసుపత్రిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అంకుర అసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రాకేష్ చల్లగుళ్ల మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు, ఖమ్మం మేయర్ పోనుకొల్లు నీరజ, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి. సుబ్బారావు, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ , క్లస్టర్ మెడికల్ హెడ్ డాక్టర్ దుర్గాప్రసాద్ , మెడికల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి గెలుపుతో మునుగోడులో సంబరాలు

**మునుగోడు ,అక్షిత ప్రతినిధి:**

హర్యానా జమ్ము కాశ్మీర్ రాష్ట్రాలలో బిజెపి పార్టీ విజయం సాధించిన సందర్భంగా మునుగోడు మండల అధ్యక్షులు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించడం బిజెపి కార్యకర్తలు ఉత్సాహంతో బాణాసంచాలు పేల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య ,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, జిల్లా నాయకులు పందుల నరసింహ, బోల్గూరి




రమేష్, మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్ ,మండల ఉపాధ్యక్షులు బొలుగూరి కృష్ణ, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, ప్రధాన కార్యదర్శి పందుల నరేష్, యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఒడిగ స్వామి, ఓ బి సి మోర్చ మండల ప్రధాన కార్యదర్శి నీలికంటి రమేష్ ,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.